అమృతాంజనీవారి
త్రామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

300992

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 66 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 7-6-1957 Reg. No. M. 111

ఈ ఏడు రాష్ట్ర ప్రణాళిక ఖర్చులో తగ్గింపు ఉ

రాష్ట్రాల సాధనసంపత్తి వివరాల సేకరణ

ఉన్నతాధికారుల సంఘ నియామకానికి ఆలోచన

న్యూఢిల్లీ, జూన్, 5: వచ్చేనాలుగు సంవత్సరాలలోను ప్రణాళికను అమలుపరచడానికి వీలుగా గల సాధనసంపదల వివరాలను రాష్ట్రప్రభుత్వాలు సేకరించాలనీ, ఇందుకు ఒక శాశ్వత ఉన్నతాధికారసంఘాన్ని నెలకొల్పాలనీ వివిధ రాష్ట్రప్రణాళికాశాఖాకార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి సూచించారు.

ఇకముందు రాష్ట్ర సాధనసంపదలలో చిన్న మొత్తాల పొదుపు అధిక ప్రాముఖ్యం వహించగలదనీ, అందువల్ల ఈ పొదుపు సేకరణకు ఒకలక్ష్యాన్ని రాష్ట్రాలు నిర్ణయించుకోవాలనీ ఆయన అన్నారు. ప్రణాళికకు, అభివృద్ధికి సంబంధం లేకుండా ఉన్న పథకాలపై రాష్ట్రాలు ఖర్చుతగ్గించాలన్నారు. రాష్ట్ర ఆదాయ మార్గాల పరిశీలనకు, ప్రణాళికకు, అభివృద్ధికి సంబంధించని కార్యక్రమాలపై ఖర్చును తగ్గించేందుకు ప్రతిరాష్ట్రంలోను ఒక ఉన్నతాధికార శాశ్వత సంఘాన్ని ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చారు.

ఈ సమావేశానికి ప్రణాళికా సంఘ కార్యదర్శి శ్రీ సుక్తాంకర్ అధ్యక్షత వహించారు. కేంద్రమంత్రులు, ప్రణాళికా సంఘ ఉద్యోగులు సభికులవచ్చారు.

కాంట్రాక్టరిక పథకాలను రూపొం [illegible] గురించి ఈ సమావేశంలో [illegible] రాష్ట్రాలు [illegible] నికి [illegible]

బాగ్దాద్ కూటమికి, ఇరాక్ నూనెకు సంబంధం లేదు

బాగ్దాద్ ప్రభుత్వం ప్రకటన

బాగ్దాద్ జూన్ 5: ఇరాక్ నూనె వ్యవహారాలకు, బాగ్దాద్ సంధి వ్యవహారాలకు ఎటువంటిలంకెను పెట్టడాన్ని తాను సహించను అని ఇరాక్ నేడు స్పష్టంగా ప్రకటించింది.

కరాచీలో జరుగుతున్న బాగ్దాదు మంత్రిమండలి సభలో ఈ కూటమి ప్రధాన కార్యదర్శి శ్రీ ఖాలీది ఇరాక్ నుంచి ఒర్కి నుండా, మధ్యధరా ప్రాంతానికి నూనెపోటాలను వెయ్యడం గూడా వర్చుకు వస్తుందని అన్నారు. ఇరాక్ ప్రభుత్వం నేడు ఈయన ఈమాటలను ఖండించింది. "ఇరాక్ నూనెను ఇరాక్ తన ఇష్టం వచ్చినట్టు సుకుంటుంది. ఇందులో ఇతరులకు సమేయం ఏమీ లేదు. ఇది కరాచీలో చర్చకు రాదు" అని ప్రకటించారు.

కేంద్రం మనస్సు మార్చుకొని పథకాలన్నీ ఆమోదించిందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జూన్ 6: "రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద, రాష్ట్రప్రభుత్వం యీ సంవత్సరం 34 కోట్ల 10 లక్షలకు తయారుచేసిన పథకాలన్నీ కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకాలకయ్యే ఖర్చులో తగ్గింపు ఏమీ ఉండదు" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యివాళ ఢిల్లీనుంచి తిరిగిరాగానే చెప్పారు.

ప్లానింగ్ కమీషన్‌తో సంప్రదించి, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారుచేసిన ప్రణాళికలలో యేమాత్రం తగ్గింపు కూడదని జాతీయ అభివృద్ధిమండలిలో ముఖ్యమంత్రి గట్టిగా వాదించారు. "కేంద్రం ఇప్పుడు తన వైఖరి మార్చుకొని, ప్లానింగ్ కమీషన్ ఆమోదించిన రాష్ట్రప్రణాళికలన్నీ అంగీకరించింది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలో యిక తగ్గింపేమీ ఉండదు. కేంద్రం ఇచ్చే సహాయం తగ్గుతుందేమో, మన ప్రణాళికనుకూడా కుదించుకోవలసివస్తుందేమోనని యిదివరలో భయపడ్డాము. ఇక ఆ భయం తీరిపోయింది" అని శ్రీ సంజీవరెడ్డి స్పష్టంచేశారు.

హైదరాబాదు మద్రాసుల మధ్య, బెంగుళూరు బరంపురముల మధ్య పరాపరి ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపడం అవసరమనే సంగతి కేంద్ర రైల్వేరవాణా మంత్రులు, గుర్తిచారని, నిన్ననే వారితో మాట్లాడానని, యీ ప్రతిపాదనను వెంటనే అధికారులు పరిశీలిస్తారని బహుశః కొద్దినెలల్లోనే, యీ ఎక్స్‌ప్రెస్ బండ్లు యేర్పాటు కావచ్చునని, ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో కొత్తరైలు మార్గాలు వేసే అవకాశమేమైనా ఉన్నదా అని అడిగా, యింతలో కొత్తమార్గాలేవీ యేర్పడే అవకాశం లేదని, మామూలుగా కొత్తరైలుమార్గాలు, పెద్ద పరిశ్రమలు కొత్తగా యేర్పడే ప్రాంతాల్లోనే వేస్తారని సమాధానమిచ్చారు.

రైలుమార్గాల కొపలా విషయం చెబుతూ, రైలుమార్గాలకు ఎక్కడైనా గండి పడితే ఆ సమాచారాన్ని సమీపంలోని రైలుమాస్టర్లకు తెలిపే గ్రామస్థులకు ఏదైనా కొంత బహుమతి యివ్వడం మంచిదని తమ సూచిస్తానని యీ మధ్యనను రైల్వేశాఖ

(4 వపుట చూడుడు)

ఆహార ధాన్యాలపై అమ్మకం పన్ను

విధించరాదనే సూచనకు ముఖ్యమంత్రుల వైముఖ్యం

న్యూఢిల్లీ, జూన్ 5: ఆహారధాన్యాలపై అమ్మకం పన్నును రాష్ట్రాలు విధించరాదనే సూచనను ముఖ్యమంత్రులలో చాలామంది అంగీకరించలేదని తెలుస్తోంది. ఈ సూచనను జాతీయ అభివృద్ధి మండలి నిన్న పరిశీలించింది. ఈ పన్నుద్వారా వచ్చే ఆదాయాన్ని-ముఖ్యంగా ప్రణాళిక కోసం అధికధనాన్ని సేకరించవలసిఉన్న ప్రస్తుత సమయంలో-వదలుకొనడం కష్టమని ముఖ్యమంత్రులు తెలిపినట్లు తెలుస్తోంది.

ఈ విషయాన్ని వచ్చే సమావేశాలలో ముఖ్యమంత్రులు తిరిగి చర్చించవచ్చునని కూడా అనుకొంటున్నారు.

బోధన్ 44 వేల ట

---కె

హైదరాబాదు, జూన్ 6: బోధన్‌లోని నిజాం చక్కెర ఫ్యాక్టరీలో యిప్పుడు నిల్వఉన్న 337 వేల టన్నుల చక్కెరలోనుంచి 44 వేల టన్నుల అమ్మకానికి విడుదల చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వు పంపింది. నిన్నటిదాకా మొత్తం 337 వేల టన్నులు అమ్మకం ఏమీ లేకుండా ఫ్యాక్టరీలోనే మూలుగుతోంది.

ఈ ఫ్యాక్టరీ వాటాల్లో నూటికి 77 వాటాలు రాష్ట్ర ప్రభుత్వానివి. దేశమంతటా పంచదార ధర బాగా పెరిగిపోయినా, ఉత్తరాదిన పంచదార ఫ్యాక్టరీలు బాగా లాభాలు గడించినా, బోధన్ పంచదార ఫ్యాక్టరికి మాత్రం కేంద్రప్రభుత్వం అనుమతి యిప్పటిదాకా రానందున లాభార్జన అవకాశం దొరకలేదు. ఇందువల్ల వచ్చేసష్టంలో ఎక్కువభాగం రాష్ట్రప్రభుత్వమే భరించాల్సి వచ్చింది.

పంచదార పడిపోకుండా చూచేందుకు ప్రతి ఫ్యాక్టరీలోనూ ఉత్పత్తి అయ్యే పంచదారలో కొలుగోలంతు ఆ ఫ్యాక్టరీలోనే ఆట్టే పెట్టడం కేంద్ర ప్రభుత్వ విధానమైనట్లు తెలిసింది.

దేశంలో పంచదార ఫ్యాక్టరీలలో కెల్లా అతిపెద్ద ఫ్యాక్టరీ అని, అది గాకుండా ఇది యించుమించు ప్రభుత్వపు ఫ్యాక్టరీయేనని, అందుచేత తమకు ప్రత్యేక సదుపాయాలు యివ్వాలని బోధన్ ఫ్యాక్టరీవారు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. మైసూరు పంచదార ఫ్యాక్టరీకి ఇలాంటి సదుపాయాలిచ్చిన సంగతి విజ్ఞప్తి చేశారు. బోధన్ ఫ్యాక్టరీ

వాటా.
నిల్వఉ
కాక ఒకమ
లనేది ఒకటి.

ఇంతవరకు కేం
ఫ్యాక్టరీకి యీ విషయ
పంప లేదు.

ద్వితీయ ప్రణాళిక కేరళ వాటా

రు 130 కోట్లకు పెంచాలని నంబూద్రిపాద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 5: ద్వితీయప్రణాళికలో కేరళ రాష్ట్ర వాటాను 87 కోట్ల రూపాయలనుండి 130 కోట్లకు పెంచాలని ప్రణాళికా సంఘాన్ని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్ కోరినట్లు తెలుస్తోంది. మొదట్లో రెండువందల కోట్ల రూపాయలను కేరళప్రభుత్వం కోరింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తమ ప్రభుత్వం తలపెట్టిన పథకాన్ని ప్రణాళికా సంఘానికి ఈ ముఖ్యమంత్రి వివరించారని తెలుస్తోంది. ఉన్నంతలో రాష్ట్ర అవసరాలకు తగినపనులు చేస్తామని ప్రణాళికా సంఘం శ్రీ నంబూద్రిపాడ్‌కు స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. పారిశ్రామిక శిక్షణాకేంద్రాలు, కర్మాగారాలు, కుటీర పరిశ్రమలు [illegible] వివిధ అభివృద్ధి పథకాలను గురించి ముఖ్యమంత్రి వివరించారని తెలిసింది.

యుక్కోటి ఆంధ్రులు చూడ ముచ్చటైన చిత్రం.....

5 వ. వారం.

కౌన్సిల్ వేశం

ర్గాల ఘర్షణ: ుల జోక్యం

డి. మే 31: పురపాలక వేశం నిన్న సాయంత్రం , కాంగ్రెసుపక్షపుభ్యులకు, వారికి తీవ్ర వాగ్వివాదం చివరకు రెండువర్గాలుగా విడి ందరు వేరే సమావేశ మవడం, కోక్యంతో సమావేశస్థలం స్కరించటం జరిగింది.
ంభంలో శ్రీ పోతుల వీరభద్ర ్యక్షతన సమావేశం జరిగింది. గరం పేటలో పురపాలక సంఘం చేసిన రోడ్లను వెంటనే నిర్మిం కోయుతులు మంచిరాజు చంద్ర బాలాజీదాసు, సోమసుందరం చారు. వీరభద్రపురంలో నీటి ులు ఏర్పాటు విషయమై శ్రీ సుందరం ప్రశ్నించారు. చర్చ ాంశంగా దీనిని వచ్చే సమావేశానికి యిదా వేస్తున్నామని అధ్యక్షులు తెలిపారు.

18 వార్డు సభ్యుడు శ్రీ పిచ్చుక శ్రీశైలం తరుచుగా 8 నెలలపాటు సభకు రానందున సభ్యత్వం రద్దు చేస్తూ కమీ మనరు పంపిన ఆదేశాన్ని సమోదు చేశారు. శ్రీ యం. వి. శాస్త్రి కోరికపై పాత రికార్డులు తెప్పించి చూడగా, పురపాలక సమావేశపు తేదీల వివరాలు తెలంపుతూ పంపే నోటీసులపై రెండు సార్లు శ్రీ శ్రీశైలంకు బదులు మరోకరు సంతకం చేసి తీసుకున్నారు గనుక రద్దు పుత్తర్వు చెల్లనేరదని శ్రీ శాస్త్రి వాదించారు. పేరుకుల స్థానంలో హర్షుల్ల శ్రీ శ్రీ శైలంకూడా యీ వాదనను బలపర్చకున్నారు. తానింకా సభ్యుడినే నని ఒకబాబు వాణిఅధ్యక్షున కిచ్చారు. శ్రీ మంచిరాజు చంద్ర శేఖరం యీబాబు దర్పనీయాంశం కాదన్నారు. శ్రీ వంకాయల సుబ్బా రావు, శ్రీ సప్పా అప్పలస్వామి, శ్రీ బాలాజీదాసు, యీ అభిప్రాయాన్ని బలపరచారు.

సభాధ్యక్షులు శ్రీ శ్రీ శైలం ఇంకా సభ్యులేనని తీర్పయించి అక్షరుపట్టీలో వంతకం చేయించారు. శ్రీ సప్పా అప్పలస్వామి లేచి ప్రశ్నలు వేయడంలో వాగ్వివాదాలు పెరిగినవి. అధ్యక్షులు, కాంగ్రెసు పక్షపుభ్యులు వెళ్లి పోయారు.

ప్రతిపక్ష సభ్యులు 15 మం ది, కాంగ్రెసునుంచి విడిపోయిన ముగ్గురు, తిరిగి అక్కడే సమావేశమైనారు. శ్రీ నిడదవోలు శ్రీ వెంకట నరసింహం అధ్యక్షత వహించారు.

శ్రీ జిల్లా సుబ్బారావు, శ్రీ శ్రీ శైలం, సభ్యత్వాలు పునరుద్ధరణ నిరాకరిస్తూ తీర్మానించారు. ఇంతలో పోలీసు అధికారులు వచ్చి కమిషనరు పురపాలక అధ్యక్షుల కోరికపై వచ్చామని, హాలులో సమావేశం ఎవరూ జరుపరాదని తెలిపారు. వారి మీద పక్షులు వెళ్ళిపోయారు. (స్వ. వి.)

బహిరంగసభలో నిరసన

రాజమండ్రి, జూన్ 1: పురపాలక వ్యవహారాలు పౌరులకు తెలియకేర్పాటు శ్రద్ధానందఘాట్‌లో బహిరంగసభ అధ్యక్షతన నిన్న సభ జరిగింది. పురపాలనలో జరుగుతున్న అన్యాయాలను, పత్రికా వైఖరులను శ్రీ చంద్రశేఖరం వివరించారు. శ్రీ జి. యస్. కృష్ణ రాజకీయ పక్షాలలాగా పురపాలనలో వ్యవహరిస్తే పట్టణ శ్రేయస్సును భంగకరమన్నారు. శ్రీ వంకాయల సుబ్బారావు తాము కాంగ్రెసునుంచి రాజీనామా చేసిన పరిస్థితి వివరించారు. శ్రీ బుద్ధ పరిపు సూర్య నారాయణమూర్తి కాంగ్రెసుపక్ష వైఖరిని విమర్శించారు. శ్రీ బాలాజీదాసు కూడా మాట్లాడారు. శ్రీ సప్పా అప్పలస్వామి ప్రభృతులు ప్రసంగించిన తరువాత గతనెల 30 న జరిగిన సమావేశం సందర్భంలో పోలీసు అధికారులు ప్రదర్శించిన వైఖరికి సభవారు నిరసన తెలిపారు.

కాంగ్రెసు కారణంకాదు

రాజమండ్రి, జూన్ 3: శ్రద్ధానంద ఘాట్‌లో నిన్న కాంగ్రెసుపక్ష అధ్యక్షత బహిరంగసభ జరిగింది. శ్రీ కె. యల్. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ పోతుల వీరభద్రరావు మాట్లాడుతూ తాము అధ్యక్షులుగా ఎన్నికైనప్పటినుంచి జరిగిన అభివృద్ధిపనులు వివరించారు. పాత్రికేయ దృక్పథం లేదని తెలిపారు. పక్షత్వం రద్దయిన పక్షాన్ని మా కోర్పినట్టుగా తాము న్యాయశాస్త్రరీత్యా ప్రవర్తించామని చెప్పారు.

శ్రీ యం. వి. శాస్త్రి కమ్యూనిస్టుల వైఖరిని నిశితంగా విమర్శించారు. పక్షత్వం రద్దయిందని జిల్లాజడ్జి నిర్ణయించేవరకు సభలో కూర్చొనివ్వాలని తాము ఆ సమావేశంలో తెచ్చిన ప్రతిపాదన న్యాయసమ్మతమే నన్నారు. (స్వ. వి.)

నిర్వికల్ప సమాధియోగ ప్రదర్శనం

మద్రాసు, జూన్ 5: కాకినాడ వాస్తవ్యులును ఇదివరకు కందస్వామి దేవాలయం పరిసరాలలో జలయోగ హరికథ చెప్పిన శ్రీ బల్లి వెంకట వేదాంత విజ్ఞాన కవి రాజాబోవులనివారం 8 వ తేదీ సా 6-30 గం॥ గోవిందప్పనాయునివీధి సౌందర్యమహాలులో నిర్వికల్ప సమాధి యోగ ప్రదర్శనం జరుపుతారు.

గోడ కూలి ఒక స్త్రీ దుర్మరణం

ఇద్దరికి గాయాలు
కడపలో సంఘటన

కడప, జూన్ 4: పట్టణంలో నిన్న రాత్రి కురిసిన విపరీత వర్షంవల్ల ఒక చోట 20 అడుగుల ఎత్తు గోడ కూలి వందున ప్రక్కన గుడిసెలో నిద్రిస్తున్న చెన్నమ్మ అనే 18 సంవత్సరాల యువతి వెంటనే మరణించింది. ఆమె సమీపంలోనే పరున్న ఆమె కుమార్తె (చంటిపిల్ల), భర్త, పల్వగాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

ప్రమాదం సంభవించే ముందు గోడలో కొంతభాగం బాగా వాని నందువల్ల, కూలి గుడిసెమీద పడింది. లోపల నిద్రిస్తున్న ముగ్గురు ఒక్కసారిగా మట్టిలోను ఇటుకముక్కలలోను ఇరుక్కుపోయారు. చెన్నమ్మ భర్త మాత్రం ఎలాగో ప్రయత్నించేసి బయటపడ్డాడు. తరువాత ఇరుగుపొరుగు వారిని కేకవేసి తనభార్య కళేబరాన్ని బయటకు తీయించాడు. చంటిపిల్ల స్వల్పగాయాలతో ప్రమాదం తప్పించుకున్నది.

గత ఒకటి రెండు రోజులుగా పట్టణంలో విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. బాలాచోట్ల ఇండ్లగోడలు కూలిపోయాయి. పెన్నానది పొంగి నందువల్ల బస్సు ప్రయాణాలు నిల్చిపోయాయి. 2 వ తేదీరాత్రి పట్టణంలో దాదాపు 6 అంగుళాల వర్షం కురిసింది. (స్వ. వి.)

కడప పురపాలక సంఘం ఆర్థిక స్థితి

పన్ను వసూలు సవ్యంగా లేదని కలెక్టరు విమర్శ

కడప, జూన్ 4: 1955-56 సంవత్సరంలో పురపాలక సంఘం ఆర్థిక పరిస్థితి మొత్తం మీద సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ పన్నుల వసూలు సవ్యంగా జరగ లేదని, అందువల్ల పురపాలక సంఘం ఈ విషయమై ప్రత్యేకంగా శ్రద్ధ వహించి బకాయిలు వసూలు చేయాలనీ జిల్లా కలెక్టరు శ్రీ షయ్యద్ అహమ్మద్ సలహా చెప్పారు.

పట్టణంలోని రోడ్లన్నింటినీ, సిమెంటుతో నిర్మించవలసియా అనీ తీర్మానించు లైన మంత్రి పానుల సహాయం ఎక్కువ మందికి లభించ చెయ్యాలనీ, ప్రతి ఇంట్లో నిర్బంధంగా సైనా మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలనీ, ఆయన పురపాలక సంఘానికి సూచించారు. పట్టణ పున్నత పాఠశాలలో స్కూల్ ఫైనల్ పరీక్షలకు వచ్చే విద్యార్థులు ఫలితాలు సంతృప్తికరంగా ఉండటం లేదు కాబట్టి సమర్థులైన ఉపాధ్యాయులను నియమించాలనీ, పాఠశాలకు వచ్చే బలహీన తనం పిల్లలందరినీ చదివించే ఏర్పాట్లు చేయించాలనీ కూడా ఆయన వివరించారు.

పురపాలక సంఘం శ్రీ జి. రామచంద్రరావు అధ్యక్షతన సమావేశమైన కలెక్టరు సూచనలను పరిశీలించింది. (స్వ. వి.)

మరి 250 మంది గ్రామోద్యోగుల రాజీనామా

కడప, జూన్ 1: గ్రామోద్యోగుల వేతనాలు పెంచే విషయమై రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరి పట్ల నిరసనగా మరి 250 మంది గ్రామోద్యోగులు నిన్న తమ రాజీనామా పత్రాలు జిల్లా గ్రామోద్యోగుల సంఘానికి అందచేశారు.

కడపజిల్లా గ్రామోద్యోగుల సంఘం నిన్న ఇక్కడి శ్రీరామకృష్ణ సమాజ మందిరంలో శ్రీ ఆర్. రంగనాథం అధ్యక్షతన సమావేశమై వస్తు ఈ రాజీనామా పత్రాల సమర్పణ జరిగినది. 125 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పరిపాలనా వ్యవస్థ గ్రామోద్యోగుల మీద ఆధారపడి ఉండగా వారి విషయంలో నిర్లక్ష్యం చూపుతూ, వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చకపోవడం శోచనీయంగా ఉన్నదని అధ్యక్షులు తమ ఉపన్యాసంలో చెప్పారు. గ్రామోద్యోగులకు నెలకు 60 రూపాయలు, గ్రామసౌకర్యానికు 80 రూపాయలు వేతనాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు. గ్రామోద్యోగులు ఐకమత్యంతో ఆందోళన సాగించినట్లయితే తప్పక విజయం సాధించగలరని కూడా శ్రీరంగనాథం చెప్పారు. అయితే ఇందుకు ప్రజల సానుభూతి సంపాదించడం ఆవశ్యకం.

శ్రీయుతులు ఎల్లప్ప శర్మ, శేషప్ప, అశ్వత్థ నారాయణరావు, గ్రామోద్యోగుల ఇబ్బందులుగురించి ప్రసంగించారు.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ సమావేశంలో తీర్మానించడమైనది.

అనంతపురం తాలూకాలో గ్రామోద్యోగులు తమ ఇబ్బందులుగురించి నివేదించుకోవడానికి వచ్చినప్పుడు వెనకొండ డిప్యూటి కలెక్టరు వారిని అవమానపరచినందుకు విరసన తెలియపరచుతూ మరొక తీర్మానంచేయడమైనది. (స్వ. వి.)

మద్రాసు, జూన్ 5: ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులకు సమావేశ తేదీలు అననుకూలంగా ఉండేదానివల్ల జూన్ నెలలో జరుగునని అనుకున్న దక్షిణ ప్రాంతీయ మండలి సంఘ సమావేశం యీ నెలలోగా జరిగే అవకాశం లేనట్లు తెలుస్తున్నది.

'కేరళలో మార్పు ఆంధ్రలోనురావచ్చు'

కాంగ్రెసువారికి రంగాగారి హెచ్చరిక

నెల్లూరు, జూన్ 3: కాంగ్రెసువాదులు ఒండొరులను గౌరవించడం, కలసి మెలసి పనిచేయడం నేర్చుకొనకపోతే కేరళలో వచ్చిన మార్పు ఆంధ్రలోకూడా వచ్చేప్రమాదం ఉన్నదని శ్రీ ఎన్. జి. రంగా రాష్ట్రంలోని కాంగ్రెసువాదులను హెచ్చరించారు.

ఇక్కడికి 70 మైళ్ళ దూరంలోఉన్న జడదేవి గ్రామంలో భారత్ సేవక్ సమాజ్ వారు నిర్వహించిన యువజన శిక్షణశిబిరంలో ఆఖరి రోజు క్రింటటి ఆదివారం జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ రంగా పైవిధంగా చెప్పారు.

కేరళకుపట్టిన గతి ఆంధ్రకుకూడా పట్టకుండా నిరోధించే నిమిత్తం తగు మార్గాలు అన్వేషించడానికి ఇంకా కొంత వ్యవధి లేకపోలేదని శ్రీ రంగా సూచించారు.

మంత్రిపదవులకు తనని ప్రాధాన్యం ఇచ్చి, వాటికోసం ఒండొరులతో తగాదా పడడాన్ని ఆయన గర్హించారు. కాంగ్రెసువాదులను తిరిగి నిర్మాణాత్మకమైనకృషికి ఉన్ముఖులుగా చేయడానికి భారత్ సేవక్ సమాజ్ కార్యక్రమం తగినసాధనమనికూడా శ్రీ రంగా చెప్పారు.

భద్రాచలం వద్ద వంతెన నిర్మాణం

ఆర్థిక సహాయానికి కేంద్రానికి అభ్యర్థన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 4: భద్రాచలం వద్ద గోదావరిపదిపై వంతెన నిర్మాణం వచ్చే ఏడాది ప్రారంభం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు నేడు ఇక్కడ చెప్పారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన పరిశీలన, అవసరాల తయారు అప్పుడే పూర్తిఅయిన పని కూడా ఆయన చెప్పారు.

వంతెన నిర్మించడానికి తగు ఆర్థిక సహాయం చేయమని భారత ప్రభుత్వాన్ని కోరనున్నట్లు శ్రీ నరసింగరావు సూచించారు.

అవామీ లీగ్‌తో కలయిక

రిపబ్లికన్ పక్షంలో భేదాభిప్రాయాలు

లాహోర్, జూన్ 4: అవామీలీగ్‌తో కలియడం అనే విషయం రిపబ్లికన్ పక్షంలో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమైనాయి. పంజాబ్‌లో తంతిరపాలా కాబినెట్ మంత్రిగా ఉంటున్న రిపబ్లికన్ సభ్యుడు జఫర్ షా అవామీ లీగ్‌తో ఏకం కావాలంటున్నారు. తమతో కాకుండ భాగ్ పాహెబ్‌కు మద్దతుపలకాలని అంటారు. చేతిలోయున్న దృష్ట్యా రిపబ్లికన్‌పక్షం అవామీలీగ్‌తో కలిసి పోవాలని ఆయన అన్నారు.

బహే, భాగ్ పాహెబ్ మాత్రం కలియడం అనే ప్రసక్తే లేదన్నారు. ఈ ఉభయ పక్షాల ఉద్దేశాలకు సంబంధమే లేదనీ, చేతిలోయున్న దృష్ట్యా తమ పక్షం కేంద్రంలో సురావర్దీని పూర్తిగా బలపరుస్తుందనీ అన్నారు. తుదకు ఆ పక్షంతో ఎన్నికలపొత్తుపెట్టుకోవడానికు అంగీకరించేది లేదన్నారు. ఎందువల్ల నంటే పశ్చిమ పాకిస్తాన్‌లో అవామీ పక్షానికి బలం ఏమీ లేదన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని రూపొందించేందుకు ఈ రెండు పక్షాల కలయిక ముఖ్యమనీ, బహే తూర్పు పాకిస్తాన్‌కు సంబంధించి వంతెనరహదారి స్వయంపాలనాధికారంపై అంగీకారం అనేది లేదనీ జఫర్ షా అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో రిపబ్లికన్ పార్టీకి అధికారం తప్పక పోతే, కేంద్రంలో సురావర్దీ కిచ్చే సహకారాన్ని ఉపసంహరిస్తారనే వార్తలు నిజం కావన్నారు.

సాంకేతిక కళాశాల ప్రారంభం

గుంటూరు, జూన్ 2: 'నవభారత టెక్నికల్ కాలేజీ' కి జాతీయ నాయకుడు సాగర్ కుడికాలువ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. ఎ. రహమాన్ ఈ రోజున ప్రారంభోత్సవం జరిపారు. ఈ సాంకేతిక కళాశాల బ్రాడీపేట మూడవ లైన్‌లో నెలకొల్పారు. కళాశాల ప్రధానోపన్యాసకులు శ్రీ కె. వి. రావు స్వాగతపదవాలు పలికారు.

దేశంలో సాంకేతిక శిక్షణ కలిగిన వారి కొరత ఉన్నదనీ అట్టి కొరత తీర్చి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడడానికి ఇట్టి కళాశాలలు అవశ్యకమని శ్రీ రహమాన్ తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు. (స్వ. వి.)

వేసవి సెలవుల న్యాయమూర్తి

హైదరాబాదు, జూన్ 3: హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యా॥ సత్యనారాయణరాజు జూన్ 4 వ తేదీనుంచి కోర్టు తిరిగి తెరచేవరకు న్యా॥ చంద్రారెడ్డికి బదులుగా వేసవి సెలవుల్లో న్యాయమూర్తిగా వ్యవహరిస్తూ ఉంటారు.

రాష్ట్ర వార్తలు

కొవ్వూరు

పూర్వ విద్యార్థి సంఘ కార్యనిర్వాహకవర్గం మే నెల ఆఖరివారంలో సమావేశమై, జూన్ 9 వ తేదిని సంఘ వార్షికోత్సవం జరపడానికి, అధ్యక్షత వహించే నిమిత్తం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పరిశోధన సాగిస్తున్న శ్రీ పి. ఎస్. ఆర్. అప్పారావును ఆహ్వానించడానికి తీర్మానించారు. కార్యవర్గ సమావేశానికి శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

నండూరు

శ్రీ ఆంధ్ర కేసరి గ్రంథాలయ సర్వసభ్య సమావేశం మే 25 వ తేదిని జరిగినది. ఈ ఏడాది కార్యనిర్వాహక వర్గానికి ఈ క్రింద సూచించిన వారిని ఎన్నుకొనడమైనది:

శ్రీయుతులు టి. ఎల్. నరసింహమూర్తి-అధ్యక్షుడు, ఎ. బాబూరావు-ఉపాధ్యక్షుడు, జె. ఎస్. రామయ్య-కార్యదర్శి, ఎ. ఎస్. మణి - సంయుక్త కార్యదర్శి, ఎన్. వి. కుబ్బారావు-కోశాధిపతి, ఎ. ఎస్. ఆర్. కె. శర్మ-గ్రంథాలయాధికారి మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

కాసన సభ్యుడు శ్రీ ప్రకడకోటయ్య అధ్యక్షతన గ్రంథాలయ వార్షికోత్సవము మే 27 వ తేదిని జరిగినది. శ్రీయుతులు టి. లక్ష్మీనారాయణ, ఎమ్. గోపాలకృష్ణశర్మ, నుండూరు బాగభూషణం, ఎన్. శివయ్య ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ ఎ. గోపాలకృష్ణశర్మ వందనాలు సమర్పించారు.

* * *

ఆంధ్రకేసరి గ్రంథాలయ వార్షిక సభ మే 27 వ కాసనసభ్యుడు శ్రీ ప్రకడకోటయ్య అధ్యక్షతన జరిగింది. ప్రకాశంపంతులుగారి మరణానికి సంతాపం ప్రకటించారు. గ్రంథాలయ నివేదికను శ్రీ మల్లాది లక్ష్మీనారాయణ చదివారు. ప్రాచీన గ్రంథాల ప్రాశస్త్యాన్ని శ్రీ బాలకృష్ణశర్మ వివరించారు.

మంగొల్లు

శ్రీ సీతారామాంజనేయ గ్రంథాలయానికి మే 30 వ తేదీ సాయంత్రం శ్రీ కొగంటి సీతారామారావు ప్రారంభోత్సవం జరిపారు.

ఆ సందర్భంలో జరిగిన సభకు శ్రీ మన్నెం వేమయ్య అధ్యక్షత వహించారు. శ్రీ బొల్లం పుల్లయ్య వక్త ప్రతిపాదన చేశారు. బాటి రాత్రి విచారి హార్మోనీ బృందం వారి చే సన్మానాలు పాటకచేరి జరిగినవి. బాలికల బృందం 'కాంగ్రెసు విజయం' బుర్రకథ చెప్పారు. శ్రీ కొమర్రాజు లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

ఆనందాశ్రమం

ఆనందాశ్రమంలో మే 31 వ తేదిని సీనియర్ టెక్నికల్ పాఠశాల ప్రారంభోత్సవం జరిగినది. పరిసర గ్రామాలనుంచి దాదాపు 40 మంది పిల్లలు పాఠశాలలో చేరినారు. ఈ ఏడాది ఆరవ తరగతి ప్రారంభించడం జరిగినది. రాబోవు రెండు సంవత్సరాలలో వరుసగా ఏడవ, ఎనిమిదవ తరగతులు కూడా ప్రారంభించడం జరుగుతుంది.

కాళహస్తి

బహదూర్ పేటలో జూన్ 1వ తేదీ సాయంకాలం ఆంబర్ చరకా శిక్షణ కేంద్రానికి కాసన సభ్యుడు శ్రీ పి. పార్థసారథి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక పంచాయతి అధ్యక్షులు శ్రీ జయరాం రావు ఆర్. పవర్ అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వి. రామానుజాచారి శిక్షణ కార్యక్రమము, లక్ష్యాలు వివరిస్తూ ప్రసంగించారు. శ్రీ టి. వేంకటాచలపతి వందనాలు సమర్పించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందదలచిన 80 మంది మహిళలు చేరారు. స్వ. వి.

నరసారావుపేట

స్థానిక పురపాలక సంఘం మే 31 వ తేదిని శ్రీ కొత్తూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించినది. పంతులుగారి స్మృతికి గౌరవ పురస్సరంగా తరువాత జాతికి సమావేశం జాయిదా వేయడమైనది. స్వ. వి.

వీరఘట్టం

వీరఘట్టం పురజనులు మే 30 తేదిని కాకినాడ మెట్రిక్ పాఠశాల ప్రారంభోత్సవం జరిగినది. పరిసర గ్రామాలనుంచి దాదాపు 40 మంది పిల్లలు పాఠశాలలో చేరినారు. ఈ ఏడాది ఆరవ తరగతి ప్రారంభించడం జరిగినది. రాబోవు రెండు సంవత్సరాలలో వరుసగా ఏడవ, ఎనిమిదవ తరగతులు కూడా ప్రారంభించడం జరుగుతుంది.

కాళహస్తి

బహదూర్ పేటలో జూన్ 1వ తేదీ సాయంకాలం ఆంబర్ చరకా శిక్షణ కేంద్రానికి కాసన సభ్యుడు శ్రీ పి. పార్థసారథి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక పంచాయతి అధ్యక్షులు శ్రీ జయరాం రావు ఆర్. పవర్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. రామానుజాచారి శిక్షణ కార్యక్రమము, లక్ష్యాలు వివరిస్తూ ప్రసంగించారు. శ్రీ టి. వేంకటాచలపతి వందనాలు సమర్పించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందదలచిన 80 మంది మహిళలు చేరారు. స్వ. వి.

నరసారావుపేట

స్థానిక పురపాలక సంఘం మే 31వ తేదిని శ్రీ కొత్తూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించినది. పంతులుగారి స్మృతికి గౌరవ పురస్సరంగా తరువాత జాతికి సమావేశం జాయిదా వేయడమైనది. స్వ. వి.

విశాఖపట్టణం

రాఘవ కళానికేతనకు మే 26 వ శ్రీ జి. కె. సుంకరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ అంగర వెంకట కృష్ణారావు ప్రసంగించారు. శ్రీ గొల్లపూడి మారుతీరావు వందనసమర్పణ చేశారు. నాటికల ప్రదర్శనం జరిగింది.

తెనాలి

వాణీవిద్యాలయం వార్షికోత్సవం మే 26 వ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటరావు అధ్యక్షతన జరిగింది. సభను శ్రీ కె. ఎల్. ఎన్. నరసింహం ప్రారంభించారు. శ్రీయుతులు ఎ. శివరామమూర్తి, ఎల్. వి. పి. ఆర్. బికల్ శర్మగారలు ప్రసంగించారు. బహుమతులను డాక్టరు కె. సత్యవతీ దేవి పంచిపెట్టారు. వినోదప్రదర్శనం జరిగింది. ఉదయం పురపాలక సంఘ కమీషనరు పతాకోత్సవం చేశారు. ప్రదర్శనను శ్రీ పి. రంగనాథం ప్రారంభించారు.

ప్రజాస్వామ్యంలో సత్యాగ్రహం

పాతవిధానానికి చోటు లేదని భావే

పూనా, జూన్ 5: గతానికీ, ప్రస్తుతానికీ పరిస్థితులు మారాయనీ, ప్రజాస్వామ్యంలో పాతవిధానపు సత్యాగ్రహానికి స్థానంలేదనీ 'భూదాన్' అనే ఆంగ్ల వారపత్రికలో ఆచార్య వినోబాభావే వ్రాశారు.

సత్యాగ్రహంవల్ల ఆశ, ఆనందం, సౌఖ్యం ఉండాలి. కాని సత్యాగ్రహం అనేది ఇప్పుడు బెదిరించడానికీ, భయపెట్టడానికీ ఒకసాధనమయింది. సత్యాగ్రహం సైనికశక్తి, నూర్యునికాంతి అంధకారాన్ని పారద్రోలేటట్లు, ప్రత్యర్థి చేతులలోని ఆయుధాలను సత్యాగ్రహం పారద్రోలుతుంది. సత్యాగ్రహం మానవునిపై మానవిక ప్రభావాన్ని కనబరుస్తుంది. సత్యాగ్రహిలో అసూయ, కోపం అనేవి ఉండవు. అన్ని విషయాలను నిష్పక్షపాతంగా పరిశీలిస్తాడు. ఇది సత్యాగ్రహానికి పరీక్ష. అలాకాకుండా ప్రత్యర్థిలో కోపాన్ని, వృద్ధిచేస్తే, అది సత్యాగ్రహంకాదు. ఎదుటివారిని తప్పుతోవలోనికి నడిపించడం సత్యాగ్రహం ధర్మంకాదు. యరవాడ జైలులో కులప్రాతినిధ్య సూత్రానికి వ్యతిరేకంగా గాంధీజీ ఆమరణ నిరశన దీక్ష పూనారు, మహాత్మాగాంధీకీ, డాక్టర్ అంబేద్కర్‌కు మధ్య పరిష్కార నిబంధనలు తిమకు ఇష్టంలేకపోయినా, గాంధీజీ జీవనోద్దేశ్యతతో రవీంద్రనాథ ఠాకూర్ మహాత్ముని వద్దకు వెళ్లారు. గాంధీజీ మారదిగా ప్రజల శ్రేయస్సు కోసం సత్యాగ్రహంచేయాలి." అని శ్రీ భావే వ్రాశారు.

మరో పదివేలమంది ప్రత్యేక సౌకర్యాలు

రాయదుర్గం తాలూకా హరిజనుల వినతి

రాయదుర్గం, జూన్ 1: రాజ్యాంగరీత్యా హరిజనులకు ఏర్పాటుచేసిన ప్రత్యేకసౌకర్యాలను మరో పదివేలమంది తాలూకాలు ఇవ్వాలని గత నెల 30 వ తేదీన ఇక్కడ జరిగిన తాలూకా హరిజన మహాసభలో ప్రభుత్వాన్ని కోరారు.

మహాసభను కాసనసభ్యుడు శ్రీ రాజారావు ప్రారంభించారు. కాసనసభ్యుడు శ్రీ చంద్రా నారాయణప్ప అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. నెన్నప్ప, బి. రామిరెడ్డి, బసప్ప, ఎస్. దేవప్ప, నిప్పాణి, సభాధ్యక్షుడు ప్రభృతులు, అస్పృశ్యతానివారణ, కార్యక్రమాలను గూర్చి, హరిజనుల ఆర్థిక, సాంఘికాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న పథకాలను గూర్చి వివరించారు.

హరిజనులకు ఇండ్లస్థలాలను మంజూరు చేసే కార్యక్రమాన్ని పూర్తిమైనంత తొందరలో అమలు జరపాలనీ, లోకడ వారికిచ్చిన భూములకు పట్టాలు ఇవ్వాలనీ మహాసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వరనంజ

మే 24 వ తేదీన గొలమీ గ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు. సభకు శ్రీ పంపతిరావు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. వి. జగన్నాథరావు, టి. వెంకటరావు, తెలికిచర్ల జగన్నాథరావు, టి. సాంబమూర్తి, ఎల్. పోములింగం, టి. సూర్యనారాయణమూర్తి, ఎల్. వీరయ్యస్వామి, టి. సత్యనారాయణ, జి. చిన్నరాజు మొదలయినవారు ప్రసంగించారు.

అనకాపల్లి

కోటరోల్డ్ యాజమాన్యాన కాకు కృష్ణ సినిమాహాలులో 16 గురు బెంగాలీ యువకులు నాటకం ప్రదర్శించారు. ప్రదర్శనంవల్ల వచ్చిన డబ్బులో రు 1 బెయ్యి రక్షా యువజన సంస్థ బాలకు వెళ్ళే యువకులకు ఇస్తారు. మరో రు 1 బెయ్యి ఇక్కడి పేదలకు సహాయంగా ఇచ్చారు.

చేబ్రోలు

శ్రీ శ్రీ శ్రీ మఠాధిపతి మే 28 వ ఇక్కడికి వచ్చారు. శివాలయంలో హిందూ మతప్రాశస్త్యం గురించి ప్రసంగించారు. స్వాములవారికి రు 116 దేవస్థానం నిర్వహణ ధర్మకర్త శ్రీ వాకిరెడ్డి శ్రీ మంతు బహూకరించారు.

విశాఖపట్టణం

రాఘవ కళానికేతనకు మే 26 వ శ్రీ జి. కె. సుంకరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ అంగర వెంకట కృష్ణారావు ప్రసంగించారు. శ్రీ గొల్లపూడి మారుతీరావు వందనసమర్పణ చేశారు. నాటికల ప్రదర్శనం జరిగింది.

తెనాలి

వాణీవిద్యాలయం వార్షికోత్సవం మే 26 వ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటరావు అధ్యక్షతన జరిగింది. సభను శ్రీ కె. ఎల్. ఎన్. నరసింహం ప్రారంభించారు. శ్రీయుతులు ఎ. శివరామమూర్తి, ఎల్. వి. పి. ఆర్. బికల్ శర్మగారలు ప్రసంగించారు. బహుమతులను డాక్టరు కె. సత్యవతీ దేవి పంచిపెట్టారు. వినోదప్రదర్శనం జరిగింది. ఉదయం పురపాలక సంఘ కమీషనరు పతాకోత్సవం చేశారు. ప్రదర్శనను శ్రీ పి. రంగనాథం ప్రారంభించారు.

ఆకాశవాణి

శనివారం, జూన్ 8

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 7 తె. వా. 7-15 ఎస్. భాను మతి 7.45 భ. వా. 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 బలరామ్‌పురీ.

మ॥ 12-30 ఫిల్మ్‌గీతాలు 12-50 మ. వా. 1 వనితావాణి (విజయవాడ నుంచి రిలే) 1-30 ఫిల్మ్‌గీతాలు 1-50 తె. వా. 2 ప్రసారసమాప్తి. 4 బాలానందం.

సా॥ 5-30 ఎ. మానాతీదేవి 5-45 కర్ణాటక సంగీతపాఠం 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ఎమ్. లక్ష్మణాచారి 6-30 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 రూపక ప్రదర్శనము: రంగస్థల పరికరములు—ప్రసంగము (విజయవాడనుంచి రిలే) 7.45 మార్గాసిద్ధిక్ అలీబేగ్ 8 ప్రణాళిక—ధరలు ఆంగ్లమున ప్రసంగము—డాక్టర్ ఎ. ఎమ్. ఖుర్షీద్ 8-15 సంస్కృత కార్యక్రమము 8-30 రేడియోన్యూస్ రీల్ 8-40 వి రామ సంగీతం 8-45 ఉర్దూ ప్రసంగము 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము. 11 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7 తెలుగు వా. 7-15 బొమ్మరిల్లు 8ఆం. వా. 8.15 హిం. వా.

మ॥ 1 వనితావాణి 1-30 సుగమ సంగీత 1-40 హిం. వా. 1-50 తెలుగు వార్తలు.

సా॥ 5-30 కౌసుమాను పుష్పావతీ దేవి. 6 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామసుల కార్యక్రమము

ప్రఖ్యాతి

శుభ్రపరచే గుణానికి, అంగరాగాన్ని రక్షించడానికి, శరీరాన్ని అంటి ఉండే సుగంధ కస్తూరి సారానికి కస్‌రాజ్ సబ్బు పేరు పడింది. రోజంతా అప్లా దాన్ని కలిగిస్తుంది.

కస్‌రాజ్
సోపు
రోజంతా
నవనవలాడుతూండడానికి

తయారీ
మోదక్ పాకే కంపెనీ, పోస్టు బాక్సు నం. 2287, కలకత్తా.



హాయిగా, స్వేచ్ఛగా
త్రొక్కడానికి
అనువైన సైకిల్

రాలె
రాబిన్‌హుడ్

సెన్-రాలె సైకిల్ ప్రతిపక్షటి శ్రేష్ఠమైన ముడిపదార్థాలను అత్యధునాతనమైన సాంకేతిక పద్ధతులద్వారా ఉపయోగించి, ప్రతి విభాగాన్ని ప్రత్యేకంగా పరీక్షించి తయారు చేయబడినది. అందువల్ల వాడకానికి ఏమీ అర్థుపెట్టకుండానే, స్వేచ్ఛగా, ఇష్టం వచ్చినట్టు సైకిల్‌ను వాడుకొనవచ్చు.

SUN RALEIGH Product
సెన్-రాలె

SRC-47 TB

"పరిపాలించవలసింది ఎవరు అనేదే ప్రస్తుతసమస్య"

విశాఖసభలో శ్రీ జయప్రకాశ్ వివరణ

విశాఖపట్టణం, మే 31: "ప్రజలను పరిపాలించే అధికారం ఎవరికి ఉండాలా అన్నదే ఈ నాడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. నాగరికత అంధకారంలోకి దారి తీసిందని ఇప్పుడు మనం గ్రహించగలిగాం. ఈ పరిస్థితులలో ఉత్పత్తి అయ్యే వస్తు సంపదలను న్యాయంగా అందరికీ పంచటం ఎలా సాధ్యమవుతుందో యోచించటం అవసరం." అని ప్రజా సోషలిస్టు పక్షనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సభకు భూదాన ఉద్యమనాయకుడు శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షత వహించారు.

శ్రీ నారాయణ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: "పరిపాలనాధికారం ఈ నాడు కొద్దిమంది చేతులలో ఇమిడి ఉన్నది. మన దేశంలో ఈ అధికారం, ఢిల్లీలోను, తదితర రాష్ట్రాల రాజధానులలోను ఉంటే కొద్దిమంది అధీనంలో ఉంది. ఇలా కాకుండా ప్రజలు, తమను తాము స్వయంగా పరిపాలించుకోగలగటానికి అవకాశాలు కల్పించాలి. సర్వోదయ సమాజ నిర్మాణానికి పూనుకున్న మహోద్యమం ఈ అవకాశాలను కల్పించేందుకే కృషి చేస్తుంది."

"సర్వోదయ ఉద్యమం ఈ నాడు దిగ్విజయంగా ముందుకు సాగిపోతుంది. గత ఆరు సంవత్సరాలలో దీనివల్ల కలిగిన ఫలితాలను పరిశీలించి చూచినట్టయితే ఉద్యమం పూర్తి ఫలితాన్ని పొందుతుందనటానికి సందేహించ వలసిన అవసరం కలగదు."

"పరిపాలనా పద్ధతుల ద్వారా, చట్టాలను తయారు చేయటం ద్వారా సర్వోదయ ఆశయాలను చేరుకోగలమని భావించటం సవ్యంకాదు. ఏదైనా ఉద్యమం ముందుగా దారి తీసింతరువాతనే చట్టాలను, నిబంధనలను తయారు చేయటం సాధ్యమవుతుంది కానీ మరో విధంగా కాదు."

"ఆర్థిక సమానతను, ముఖ్యంగా ఉత్పత్తి అయిన వస్తువులను అందరికీ సమానంగా పంచాలనే ఆశయం ఎప్పటికప్పుడు దూరమవుతూనే ఉంది. ఈ ఆశయాన్ని రష్యాదేశంలో కూడా అమలు జరపలేక పోయారు. అక్కడ కూడా వ్యక్తుల రాబడులలో విపరీతమైన తేడాలు ఉండేందుకు అవకాశాలున్నాయి. వస్తుసంపదలను కానగాల ద్వారా అందరికీ సమానంగా పంచాలని ఆ దేశంలోని కమ్యూనిస్టు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలన్నీ నిష్ఫలం అయిపోయాయి. ఈ కార్యక్రమంలో వారి నాయకుడు స్టాలిన్ అనేక మందిని తుపాకులతో కాల్చివేశాడు."

"ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు స్వలాభాలకోసం పోటీలు పడుతున్నవి. ఈ పోటీలు తొలగి పోవాలంటే ప్రజలు స్వపరిపాలన, ప్రకృతి శక్తుల మీద పైన పాటికోసం కృషి, వైయ్యారి, ఈ సందర్భంలో అన్ని సమస్యల కన్నా నైతిక సమస్యలకు ఎక్కువ ప్రాముఖ్యం ఉన్నది. సంపద ఉండటం అవసరమే అయినా సంఘ శ్రేయస్సుకు, విలువలకు వ్యతిరేకంగా ఉండకే సంపాదన మంచిది కాదు. విజ్ఞాన శాస్త్రంలో మానవజాతి సాధించిన అభివృద్ధికి దీటుగా నైతిక రంగంలో కూడా అభివృద్ధిని సాధించటం అవసరం. ఇందుకు వినోబాజీ అనుసరిస్తున్న సర్వోదయ ఆశయాలే గత్యంతరం."

పి. ఎస్. పి. సభ్యత్వానికి రాజీనామా ఇచ్చే అవకాశం

విజయవాడ, జూన్ 8: సర్వోదయ ఉద్యమ ప్రచారంకోసం కాలాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రజా సోషలిస్టు పక్షంలో తమకున్న పూర్వపు సభ్యత్వానికి వచ్చే రెండు మాసాలలో రాజీనామా చేయవచ్చునని, ఆయన వెంట ఆంధ్ర జిల్లాలో పర్యటించిన కొంతమంది భూదాన ఉద్యమనాయకులు వెల్లడించారు.

శ్రీ నారాయణ 15 రోజులపాటు ఆంధ్రజిల్లాలలో భూదాన ఉద్యమ ప్రచారం నిర్వహించి ఈ నెల 1 వ తేదీన పాట్నా బయలుదేరి వెళ్ళారు.

శ్రీ జయప్రకాశ్ తమ ఈ పర్యటన కార్యక్రమంలో అనేక బహిరంగ సభలలో ప్రసంగించారు. రాజకీయ పక్షాలు అధికారం సంపాదించేందుకు పెనుగులాడుతాయనీ, "సర్వోదయం" అలా కాకుండా అధికారాన్ని ప్రజల పరం చేస్తుందనీ ఆయన తమ ఉపన్యాసాలలో చెప్పారు. "సర్వోదయం" ప్రత్యేక రాజకీయపక్షం కాకపోవటమే కాక అసలు రాజకీయపక్షాలు అనుసరించే విధానాలపైనే ఆసక్తి చూపదని శ్రీ నారాయణ వివరించారు.

శ్రీ జయప్రకాశ్ వచ్చే సంవత్సరమంతా బీహార్ రాష్ట్రంలోనే గడిపి గ్రామరాజ్య ఆశయాలను ప్రచారం చేస్తారట.

ఆంధ్రదేశంలో ఆయన పర్యటన చిత్తూరుజిల్లాలో ప్రారంభమై విజయనగరంలో సమాప్తమైంది. ఏడు జిల్లాలలో మొత్తం 1500 మైళ్ళు పర్యటించి శ్రీ నారాయణ దాదాపు 50 బహిరంగ సభలలో ప్రసంగించారు. భూదాన ఉద్యమంకోసం ప్రజలు ఆయనకు సుమారు రు 6 వేలు నిధిని సమర్పించారు.

ద్రాక్షారామంలో ఒక పట్టభద్రుడైన యువకుడు సర్వోదయ ప్రచారానికి జీవనదానం చేశాడు. మరో 60 మంది "సమయదానం" చేయటానికి సమ్మతించారు. వీరు రోజూ కొంతసేపు భూదానఉద్యమవ్యాప్తికి కృషి చేస్తారు. గుంటూరుజిల్లా కారంచేడు గ్రామంలో అనేకమంది మహిళలు సంపత్తిదానం చేశారు.

పట్టమటలో జరిగిన గ్రామరాజ్య మహాసభకు అధ్యక్షత వహించేందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఏప్రిల్ 26 వ తేదీన విజయవాడ వచ్చారు. మహాసభ అనంతరం ఆయన కేరళ రాష్ట్రంలో జరిగిన సర్వోదయసమ్మేళనానికి హాజరై తిరిగివచ్చి ఆంధ్రలో పర్యటనకు పూనుకున్నారు.

విజయనగరంలో ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నారాయణ గ్రామరాజ్య కార్యక్రమంలో పాల్గొనవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూదాన, గ్రామదాన ఉద్యమాలను సవ్యంగా నిర్వహించందే గ్రామరాజ్య కార్యక్రమం అమలు జరగదనీ, అందువల్ల కార్యకర్తలు ప్రతిగ్రామంలోను గ్రామరాజ్య ఆదర్శాలను ప్రచారంచేయటానికి గ్రామరాజ్యసమితులను ఏర్పాటు చేయాలనీ ఆయన కోరారు.

భీమవరంలో గ్రామ రాజ్య కార్యకర్తల శిక్షణ

గ్రామరాజ్య ఉద్యమ కార్యకర్తలకు శిక్షణ, గరిపే నిమిత్తం ఈనెల 24 వ తేదీనుంచి ఏడురోజులపాటు భీమవరంలో శ్రీ గోపరాజు రామచంద్రరావు అధ్యక్షతన శిక్షణశిబిరం ఏర్పాటు చేస్తారు. అఖిలభారత సర్వసేవా సంఘ అధ్యక్షుడు శ్రీ ధీరేంద్ర ముజుందార్, కార్యదర్శి శ్రీ వల్లభస్వామి శిబిరాన్ని సందర్శిస్తారు.

తిరుపతి కమీషనర్ అధ్యక్షుల 'పక్షపాతం'

పురపాలక సంఘం అసమ్మతి

తిరుపతి, జూన్ 8: పురపాలక సంఘంలో ఒక పార్టీయొక్క పక్షపాతం బుద్ధితో కమీషనర్ వ్యవహరిస్తున్నాడని పురపాలక అధ్యక్షులు తనకు లేని అధికారాలను పుచ్చుకొని దుర్వినియోగం చేస్తున్నారని, క్రితం శనివారం సాయంత్రం సమావేశంలో పురపాలక సంఘం అసమ్మతి ప్రకటించింది. ఆ అసమ్మతికి సూచనగా బిడు నిముషాల పాటు సమావేశం వాయిదా వేశారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సి. ఎస్. వీరాస్వామి నాయుడు అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగానే సభ్యుడు శ్రీ పి. ఎస్. గురవారెడ్డి, కమీషనర్ పురపాలక సంఘంలో ఒక పక్షంయొక్క పక్షపాతం చూపుతూ ఫలానా ఫలానా పనులు చేస్తున్నాడని, పురపాలకఅధ్యక్షుడు లేని అధికారాలను తీసుకొని దుర్వినియోగం చేస్తున్నాడని యీ ఉభయుల చర్యలను గర్హిస్తూ, యీసంఘం తమ అసమ్మతికి సూచనగా రు నిముషాల పాటు సమావేశాన్ని వాయిదా వేయాలని ఒక ప్రతిపాదన తెచ్చారు. పురపాలక అధ్యక్షుడు యెలా అధికారం దుర్వినియోగం చేస్తున్నారో, యీ ప్రతిపాదనలో ఒక జాబితా ఇచ్చారు. ఇవన్నీ విచారణ జరపడానికి తీర్మానం ప్రతిని ప్రభుత్వానికి, యిందుకు సంబంధించిన అధికారులకు పంపాలని, ప్రతిపాదకులు కోరారు.

ఈ ప్రతిపాదనను శ్రీ వి. వి. నారాయణపెట్టి బలపర్చారు. ఓటుకు పెట్టగా అధికసంఖ్యాకుల ఆమోదం పొందింది. ముగ్గురు మాత్రం వ్యతిరేకంగా ఓటు చేశారు. బిడు నిముషాల పేరు అయిన తర్వాత సమావేశం ప్రారంభమైంది.

సిబ్బందికి కరవు భత్యం

పురపాలక సిబ్బందికి 57 ఏప్రిల్ 1 నుంచి 6/-లు కరవుభత్యం ఇవ్వాలని ప్రభుత్వం పంపిన ఉత్తర్వును యీ సమావేశంలో ఆమోదించారు. స్థానిక ప్రభుత్వ శాఖల ఉన్నత పాఠశాల నిర్వహణను దేవస్థానానికి త్వరగా బదిలీ చేయాలని, యిలా చేసినట్లయితే ప్రజలకు, ఆ సంస్థకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఇంకో తీర్మానం చేశారు.

తెలంగాణాలో ప్రణాళికల ఉద్యోగుల నియామకం

హైదరాబాదు, జూన్ 5: తెలంగాణా ప్రాంతానికి ఈ క్రింది వారిని ప్రణాళికల శాఖ అధికారులుగా నియమించారు.

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంట్ ఉద్యోగంనుంచి విడుదలయిన తరువాత హైదరాబాదు జిల్లా ప్రణాళికలశాఖ అధికారిగా శ్రీ పి. సత్యనారాయణ పని చేస్తారు.

సంగారెడ్డి డెప్యూటీకలెక్టరు ఉద్యోగంనుంచి విడుదలయిన తరువాత మెదక్ జిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ ప్రేమ్‌రాజ్ మాథుర్ పనిచేస్తారు.

మహబూబ్‌నగరం డెప్యూటీ కలెక్టరుద్యోగంనుంచి విడుదలయిన తరువాత మహబూబ్ నగరంజిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ ఖాదర్ అలీఖాన్ పనిచేస్తారు.

భువనగిరి డెప్యూటీ కలెక్టరుద్యోగంనుంచి విడుదలయిన తరువాత నల్లగొండ జిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ దిల్‌కుమార్ పనిచేస్తారు.

కర్నూలు జిల్లా ప్రణాళికల శాఖాధికారి ఉద్యోగంనుంచి విడుదలయిన తరువాత వరంగల్లుజిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ అదిల్ బేగ్ పని చేస్తారు.

కరీంనగరం డెప్యూటీ కలెక్టరుద్యోగంనుంచి విడుదలయిన తరువాత కరీంనగరంజిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ నిజామ్‌యార్ ఖాన్ పనిచేస్తారు.

వరంగల్లు డెప్యూటీ కలెక్టరుద్యోగంనుంచి విడుదలయిన తరువాత అదిలాబాదుజిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ మహమ్మద్ అలీ బక్రీ పనిచేస్తారు.

నూజివీడు రెవన్యూ డివిజనల్ అధికారుద్యోగంనుంచి విడుదలయిన తరువాత నిజామాబాదు జిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ యస్. సుబ్బారాయుడు పని చేస్తారు.

మెదక్ డిప్యూటీ కలెక్టరుద్యోగంనుంచి విడుదలయిన తరువాత ఖమ్మం జిల్లా ప్రణాళికల శాఖాధికారిగా శ్రీ కె. రంగారావు పనిచేస్తారు.

నెలవు పూర్తి అయి వచ్చిన తరువాత కర్నూలు జిల్లా ప్రణాళికలశాఖాధికారిగా శ్రీ అదిల్ బేగ్‌కు బదులు శ్రీ జి. నారాయణపెట్టి పనిచేస్తారు.

చేనేత పారిశ్రామికులకు విడవకుండా పనిచూపే పథకం

సహకార సంఘాల రిజిస్ట్రారుకు వివరణ

హైదరాబాదు, జూన్ 4: "చేనేత వస్త్రాల అమ్మకంపై ఇస్తున్న సుదరాను నిలిపివేసి ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిస్తున్న రు 60 లక్షలను సహకార సంఘాలకు పెట్టుబడిగా ఇవ్వడానికి భారతప్రభుత్వం అంగీకరిస్తే రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు మొత్తం రు 2½ కోట్ల పెట్టుబడి సమకూరుతుంది. చేనేత సహకార సంఘాలలోని 8 లక్షల మంది చేనేత పారిశ్రామికులకూ సంవత్సరం పొడవునా విడవకుండా పని కలిపించడం సాధ్యమవుతుంది." అని సహకార సంఘాల రిజిస్ట్రారుకు ఆంధ్రచేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య సూచించారు.

శ్రీ కోటయ్య ఇంకా ఇట్లా వివరించారు:

"సెస్సు" నిధినుంచి కొంతడబ్బు చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి సమకూర్చడానికి ఇప్పటికానా వినియోగిస్తూ వచ్చారు. సెస్సునిధినుంచి ఈ సంవత్సరంనుంచీ పెట్టుబడిగా డబ్బు ఇవ్వమనీ, రిజర్వు బ్యాంకునుంచి చేనేత పారిశ్రామికులు తమకు కావలసిన పెట్టుబడి సమకూర్చుకోవాలనీ భారత ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వు బ్యాంకునుంచి చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి సమకూరడమనేది సాధ్యమయ్యేపని కాదు. చేనేత సహకార సంఘంలోని ఒకలక్షమందిచేనేత పారిశ్రామికుల తాత్కాలిక సహాయానికని ముదరా రూపంలో రు 60 లక్షలను చేనేత వస్త్రాల కొనుగోలుదార్లకు ఉచితంగా ఇవ్వడం కంటే, చేనేత సహకార సంఘాలకు శాశ్వత సహాయమిచ్చే పెట్టుబడిగా ఈ రు 60 లక్షలనూ ప్రత్యేకించడం శోచనీయం."

"నిజానికి చేనేత సహకార సంఘాలలో తయారయ్యే వస్త్రాలను వినియోగదార్లకు కొంచెం చవకగా లభింపచేయడానికే ఈ ముదరా పథకం ఉపయోగపడుతోంది కాని, చేనేత సహకార సంఘాలలో చేరకుండా విడిగా ఉంటున్న నాలుగు లక్షలమంది చేనేత పారిశ్రామికులూ తాము తయారుచేసిన వస్త్రాలను తక్కువ ధరలకు అమ్మికొంతవరకూ నష్టపోవలసి వస్తున్నది. ఈ విధంగా ఈ ముదరా పథకం మొత్తం చేనేత పరిశ్రమ అభివృద్ధికి వినియోగపడకపోగా చాలామంది చేనేత పారిశ్రామికులకు నష్టం కలిగిస్తోంది. ఇటువంటి పరిస్థితులలో ముదరా ఇవ్వడానికని డబ్బును ఇచ్చే బదులు, ఆ మొత్తమంతటినీ పెట్టుబడిగా ఇచ్చి చేనేత సహకార సంఘాలు ఇప్పటికంటే బాగా పనిచేయడానికి తోడ్పడడమే కర్తవ్యం కాగలదు."

ప్రకాశంగారి అస్థికల నిమజ్జనం

మిరియాలగూడెం, జూన్ 30: శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అస్థికలను నిన్న అపరాహ్నం వాడపల్లి వద్ద కృష్ణా, మూసీనదుల సంగమంలో వేదప్రవచనాలతో కలిపివేశారు.

శ్రీ ప్రకాశంగారి అస్థికల పాత్రను నిన్న మధ్యాహ్నం ఇక్కడికి హైదరాబాదు నుంచి తీసుకొని వచ్చారు. ఇక్కడి ప్రజలు బాటిమీద దండల పుష్పాదులు చల్లి తమభక్తిప్రపత్తులు చెల్లించుకొన్నారు. గాంధిపార్కు నుంచి హాటిని వాడపల్లికి తీసుకొని వెళ్ళి సంగమంలో కలిపారు.

హైద్రాబాదు ఆక్ట్రాయి పన్నుశాఖ ఉద్యోగుల వేతనాలు

సవరించాలని పురపాలకసంఘ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 5: స్థానిక పరిపాలనాశాఖ ఉద్యోగుల వేతనాల స్థాయికి ఆక్ట్రాయి పన్నులశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ల వేతనాలను సవరించాలని సోమవారం జరిగిన సమావేశంలో హైదరాబాదు పురపాలక సంఘం నిర్ణయించింది. సమావేశానికి శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షత వహించారు.

జాబిలీహిల్స్ ప్రాంతంలో భారత సేవా సుండలి కార్యాలయ భవనానికి స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. భవన నిర్మాణం రెండుసంవత్సరాలలో పూర్తి కావాలని ఒక షరతు పెట్టారు.

కొన్ని షరతులు విధిస్తూ పురపాలక సంఘానికి ప్రభుత్వం మంజూరు చేసిన ధనసహాయం వ్యవహారాన్ని స్థాయీ సంఘం పరిశీలనకు పురపాలక సంఘం పంపించింది. ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ ఎర్రం సత్యనారాయణ ఇట్లా అన్నారు: "పురపాలక సంఘానికి ప్రభుత్వం రు 90 లక్షలదాకా సహాయంగా ఇచ్చే అవకాశం ఉన్నా, రు 10 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఇటువంటి షరతులు అనవసరం.

ఆంధ్ర ఇంజనీర్ల సంఘం

హైదరాబాదు, జూన్ 5: ఖైరతాబాదులోని ఇంజనీర్ల సంఘ కార్యాలయంలో ఆంధ్ర ఇంజనీర్ల సంఘం త్రిశతి యవార్షికోత్సవం ఈ నెల 9 తేదీన జరుగుతుంది. సభను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభిస్తారు. మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు కూడా సభలో ప్రసంగిస్తారు.

దేశగౌ

నౌకా

యువకుల

విశాఖపట్నం, శిక్షణ పూర్తిచేసి రకు గవర్నరు శ్రీ పంచి వారి విద్యాప్రధాన శిబిరంలో రి ప్రాథమిక శిక్షణ పి చేశారు.

నౌకా స్థావరం వద్ద తులకు కాప్టెన్ శ్రీ ఆర్ స్వాగత మిచ్చారు. సర్కార్ వద్ద యీ కి ంది. విద్యాసాలు మాధుర్ అధ్యక్షతన జ శ్రీ త్రివేది ప్రసం విద్యాసాలను అభినందిం ఉజ్వల భవిష్యత్తు కలద. వెళ్లినపుడు రాయ బారు రించి దేశ గౌరవాన్ని కా పుడ్డోధించారు. దేశానికి నికి సర్వవేళల సిద్ధంగా వుం విజ్ఞప్తిచేశారు. స్వ.

నగరంలో పోలీసు నిషేధ ఉత్తరవు పొడిగింపు

మద్రాసు, జూన్ 4: మద్రాసులో యిదివరనుంచి అమలులో ఉన్న మద్రాసు నగర పోలీసు చట్టం సెక్షన్ 41 క్రింద నిషేధపుటుత్తరవును జూన్ 6నుంచి మరి రెండు వారాలపాటు 19వ తేదీవరకు పొడిగిస్తూ పోలీసు కమిషనరు ఉత్తరవు చేశారు.

వాడకే
లోనూ,
దయా వినిరి.
సౌకర్యం ఏర్పాటు
సిమెంటు ఫ్యాక్టరీల
నిదుపోలు గ్రామంలో
ర్యాలు ఏర్పాటు చేశారు.

కాగితంపై
వ్రాయడమే
ఆనందం

మెత్తగా, హాయిగా వ్రాయడమే ఒక్కొక్కసారి సమస్య అవుతుంది. వ్రాయడానికి తగిన ఉత్సాహం, మంచి కాగితం మాత్రమేగాక పీటికి తగినట్టు దక్కుగా వ్రాయడానికి తగిన పెన్నుకూడా కావాలి. దక్కుగా, హాయిగా, వ్రాయడానికి తగినట్టుగా ప్లాటో పెన్నులు తయారుచేయబడినవి. సునిశితంగాను, శాశ్వతంగాను వుండే పాలిష్ పట్టబడ్డవి. చిల్లవు. పిరా కారదు. అందుచేత రీమంగొండి వ్రాయవలసి వచ్చినపుడు అది ఆనందదాయకంగా వుంటుంది.

plato

అంటే కాగితంపై వ్రాయడం ఆనందదాయకమన్న మాట!

తరలు రి. 4/-లు మంచి రి. 18/-లు వరకు

మాత్రేవారి ఉత్పత్తి PLATO

వ్యాపారానికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ
మా సోల్ డిస్ట్రిబ్యూటర్స్‌కే వ్రాయాలి:—
బెస్ట్ ఫౌంటెన్ పెన్ డిపో
19, దేవకరన్ మేన్షన్
ఫ్రెన్చెస్ స్ట్రీట్, బొంబాయి 3

chilpi-mp-468 Telugu

మద్రాసు ఏజెంటు: ది ప్లేటో ట్రేడర్, 97 నారాయణ ముదలిపిధి, మద్రాసు 1.

'అనాసిన్'
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక

1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'—గొప్ప బాధానివారణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి పరమాణు ముఖ్యస్థానములందు సంయుక్తపర్యాను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతపోట, కండ నొప్పులనుండి తూడిగా, మరమీతమైన శీఘ్రవిముక్తిని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. నేవించుటకు 'అనాసిన్' కంటె అతి సురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుము! 'అనాసిన్' వైద్యుని పొషధయోగము వంటిది. అది గుండెకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణి ఎందుకనగా ప్రతివాడును 'అనాసిన్' ను కొనగలడు.

ఒక ప్యాకెట్ వెల 12 నయా పైసలు మాత్రమే.

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

జార్జి మేస్సర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, లిమిటెడ్ ఉపయోగకులు.

ఒక ప్యాకెట్ వెల 12 నయా పైసలు మాత్రమే

...గా నడి
...జరిపారు.
...ం ఘం
...చిత్తూరు
...ం లేని సమ
...ఆ సమస్య
...కానంతవరకూ
...ంతి వుండదని
...స్తూ వచ్చారు.
...టాస్కర్ తీర్పును
...కరిస్తారనే నమ్మ
...ఆ తీర్పు పూర్తిగా
...కరంగా వుం టే
...రిహద్దు వివాదం
...స్కారమైనా, కాక
...పటాస్కర్ తీర్పు
...హద్దు సమస్యల
...నికి ప్రాతిపదిక
...ం. ఆంధ్ర, మద్రాసు
...ల్లు తీర్పును అంగీక
...నున్నవి గనుక, అదే
...త్రం ప్రకారం ఇతర వివాద
...ప్రాంతాల విషయంలోనూ
అంగీకారానికి రావచ్చును.

అభివృద్ధికోసం పన్నులు తప్పవు

డాక్టర్ రావు వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6: కేంద్రాభివృద్ధికీ, ఆత్మగౌరవం, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాల రక్షణకు సామాన్య మానవుడు పన్నులు చెల్లించడం తప్పదని ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త శ్రీ వి. కె. ఆర్. వి. రావు అన్నారు. ఐ. టి. పన్నుల చెల్లింపులో ధనవంతులకు మినహాయింపులు ఈయరాదనీ, తమవద్ద వసూలుచేసిన సొమ్మును పొదుపుగాను, జాగ్రత్తగాను ఖర్చు చేయాలనీ కోరే హక్కు ప్రజలకు ఉందన్నారు.

క్రొత్త పన్నుల విషయమై ఆలిండియా రేడియోలో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు. "విదేశీ వస్తువులపై అధిక పన్నులను విధించి, సామాన్య మానవునిపై పన్నుల భారాన్ని తొలగించ కర్చువనే నూరుపూడా ఆచరణ యోగ్యం కాదు. విదేశీయులను గౌరవించాలనే అతిథి మర్యాదలు ఆలావుంచి, దేశీయపారిశ్రామికాభివృద్ధికి విదేశీయుల పెట్టుబడి ఎంతో అవసరం ఉందన్న విషయాన్ని గుర్తించాలి. విదేశీ వస్తువులను జాతీయం చేయడం లేదా వాటిపై పన్నులను అధికం చేయడంలాంటి పనులను ఇప్పుడు ప్రారంభిస్తే, ప్రణాళికను అమలు జరపడంలో ఎన్నో చిక్కులు కలుగుతాయి. త్యాగం అనేది ఏమీ లేకుండా, దారిద్ర్యం నుంచి ఉన్నతిని పొందలేము. ఈ అభివృద్ధిలో పారుశ్యమానవుడు కనకంగు భారాన్ని తాను వహించాలి. అందులోనూ భారతదేశంలో అత్యధికులు సామాన్య మానవులే. అందువల్ల వీరు కష్టాలను సహించి, త్యాగం చేయకతప్పని ఉంది. దేశంలో ధనవంతులు బహు కొద్దిమంది ఉన్నారు. వీరందరి ఆస్తులూ ప్రభుత్వం స్వాధీనం తీసికొన్నా, శీఘ్ర ఆర్థికాభివృద్ధి సమస్య తీరిపోదు. ధనవంతులపై పన్ను వేయడం కన్నా, ఏమీ చేయడానికి వీలులేదు. ఈ బడ్జెట్‌లోని ఒక లోపం ఏమంటే-ఆదాయపు పన్ను చెల్లించే అధిక ధనవంతులకు ఏడున్నర కోట్ల రూపాయల పన్నును తగ్గించారు. ఈ ఆదాయపు పన్ను సంపద, ఖర్చులపై పన్నుందనే వాదం సంతృప్తికరంగా లేదు. ధనవంతులతోపాటు బీదవారిపై కూడా పన్ను వేయడం క్షమంజసమే. కాని ధనవంతులపై తగినంత భారం పన్ను విధించాలి."

"సామాన్య ప్రజలు పన్నులు చెల్లించలేకనేది నిజమే. కాని వారు కొంత త్యాగం చేయాలి. అలా చేయకపోతే, ప్రస్తుత కనిష్ట జీవన ప్రమాణాలలోనే ఇకముందు కూడా వారు ఉండవలసి వస్తుంది. పైగా, జనాభా పెరుగుదల వల్ల, పరిస్థితి మరీ అధ్వాన్నంకాకుండా. అందువల్ల ఇప్పటికన్నా దుర్భరపరిస్థితుల సమకూరించాలి. పోతే కొంత మందికి ప్రణాళిక తగ్గించమంటున్నారు. దీనివల్ల ప్రణాళిక ఉద్దేశమే తారుమారు కాకుండా. అందువల్ల ప్రణాళికను తగ్గించడం అనేది కుదరదు. పరోక్ష పన్నుల ద్వారా వచ్చే సుమారు 76కోట్ల రూపాయలూ సామాన్య మానవుడే చెల్లించవలసిన పనిలేదు. దీనిలోని ఆరుకోట్ల ఎగుమతి, దిగుమతి పన్నులతో ఆ తడికి ఏమీ సంబంధం లేదు. సిమెంటు, ఉక్కుపై విధించిన అధిక ఎక్సైజ్ సుంకం ద్వారా వచ్చే సుమారు పన్నెండున్నర కోట్ల రూపాయలూ, సామాన్య ప్రజలకూ సంబంధంలేదు. పైగా, మోటార్ స్పిరిట్, డీజిల్ ఆయిల్‌లపై ఎక్సైజ్ సుంకం హెచ్చింపువల్ల సుమారు 9 కోట్ల రూపాయలలోనూ అధిక భాగం లో ప్రజలకు సంబంధంలేదు. రైల్వే టిక్కెట్లు, ఉత్తరాలు మొదలైనవాటి వల్ల వచ్చే సుమారు 49 కోట్ల రూపాయలు సామాన్య మానవునికి వర్తిస్తాయి. సామాన్య మానవునిపై మనికి ఈ పన్ను ఒక రూపాయికి పైగా పడుతుంది. వీటే ధనవంతులకన్నా, సామాన్య ప్రజలు మనికి తక్కువపన్నే చెల్లిస్తారు. కాని పన్ను తక్కువగానే ఉన్నా, తక్కువ ఆదాయాలవల్ల ప్రజలకు కొంత చిక్కు కలగడం నిజమే."

బాగ్దాద్ కూటమిలో తీవ్రమైన కలతలు

పాక్, ఇరాక్ ప్రధానులతో బ్రిటిష్ విదేశీమంత్రి ఘర్షణ

కాశ్మీర్ సమస్యపై సురావర్దీకి పరాభవం

కరాచి, జూన్ 6: బాగ్దాద్ కూటమి చర్చలల్లో, ముస్లింరాజ్యాలు ఎలాగైనా, తమతమ ప్రాంతీయ వివాదాలను చొప్పించాలని ప్రయత్నించాయి కాని, బ్రిటన్ అమెరికాలు పడనివ్వలేదు. అందువల్ల యీ కూటమిలో తీవ్రమైన కలతలు యేర్పడ్డాయని లండన్‌లోను, కరాచీలోను పత్రికలు ప్రకటించాయి.

కమ్యూనిస్టు ప్రమాదమేగాకుండా ఇంకా యితర విషయాలను యీకూటమి తనఅజలోకి తీసుకోవాలా అక్కర లేదా అనేవిషయంపై బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ ముస్లింరాజ్యాల ప్రతినిధులు-ముఖ్యంగా పాకిస్తాన్, ఇరాక్ ప్రతినిధులు ఘర్షణ పడ్డారని, లండన్ డెయిలీ మెయిల్ పత్రిక యీనాళ కరాచీనుండి తమవిలేఖరి పంపినవార్త ప్రకటించింది.

బ్రిటన్ అమెరికాల హెచ్చరిక

ఇజ్రేల్ వల్ల కలుగనున్న ప్రమాదంను కూటమి సంయుక్త ప్రకటనలో ఇరికించాలని ఇరాక్ ప్రతినిధి చెప్పాడట. అసలు అన్నింటికన్నా పెద్దప్రమాదం అంతర్జాతీయ కమ్యూనిజం. దానిపైనే 'మన' దృష్టి కేంద్రీకరించాలని బ్రిటన్ అమెరికాలు చెప్పాయట.

ఎప్పుడు బాగ్దాద్ కూటమి సమావేశం జరిగినా, కాశ్మీరుపై తనహక్కులను ఉద్ఘాటించడానికి తొందు పాకిస్తాన్‌లో భారత ఏజెంట్లు విద్రోహ చర్య లేవో సాగిస్తున్నారని వల్లె వేయడానికి పాకిస్తాన్ ఆ సమావేశాన్ని వినియోగించుకోవాలని తంటాలు పడుతుందని యిక్కడ రాజకీయవర్గాలవారు వ్యాఖ్యానించారు.

ఇలాంటి ప్రయత్నాలు సాగనిస్తే అంతర్జాతీయ కమ్యూనిజం నిరోధానికి చేర్పడ్డ యీ కూటమికి దుష్ఫలితాలు కుందని బ్రిటన్ అమెరికాలవర్గాలవారు గ్రహించారు.

బాగ్దాద్ కూటమి మంత్రిమండలి సమావేశంలోనూ, సైనిక సంఘం సమావేశంలో, యిలా తీవ్రమైన అభిప్రాయ భేదాలు వచ్చినట్లు కరాచీ పత్రికలు ప్రచురించాయి.

బాగ్దాద్ కూటమి ఉపసంఘం విద్రోహ చర్యల నిరోధానికి చేసిన శిఫార్సులను అమలు జరపడం గురించి యీ విభేదాలు వచ్చాయని పాకిస్తాన్‌లోని కాశ్మీర్ ప్రాంతంలో, భారతదేశం విద్రోహ చర్యలు ప్రోత్సహిస్తున్నదని పాకిస్తాన్ చెప్పిందని పాక్ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా తెలుపుతున్నాడు.

నిన్న మధ్యాహ్నం మళ్లా చర్చలు జరుగుతూ వుండి. అమెరికా బ్రిటన్లు యీ కూటమి, ప్రాంతీయ వివాదాల జోలిపెట్టుకోరాదని కమ్యూనిజం నిరోధానికే యిది ఏర్పడిందని గట్టిగా చెప్పాయట.

సమష్టి సైన్యాధిపత్యం

ఈ కూటమిలోని రాజ్యాల సేనలన్నింటిపైనా, సమష్టిగా ఒక ఆధిపత్యం ఉండాలనే ప్రతిపాదనపై అభిప్రాయ భేదాలు వచ్చాయని, అమెరికా యీ ప్రతిపాదనకు అంగీకారం తెలిపినా మిగతా రాజ్యాలలో కొన్ని ఒప్పుకోడం లేదని డాక్టర్ పత్రికా విలేఖరి తెలిపాడు.

ఇలా సమష్టి సైన్యాధిపత్యాన్ని యేర్పాటు చేయడానికి కూటమి సైనిక సంఘం నిశ్చయించిందని, యింగుకు తొలిచర్యగా, రక్షణ వ్యూహాలపై నిబ్బందిని యేర్పాటుచేయడం జరగవచ్చని ఇస్లామ్ కరాచీపత్రిక వ్రాసింది.

సమష్టి సైన్యానికి ఆధిపత్యంవహించడానికి ఇరాక్‌రాజు ఒప్పుకోనని ఇదివరకే తెలిపోయింది. ఇప్పుడు అమెరికా కూడా, ఆ ఆధిపత్యానికి యిష్టపడడం లేదని యీ పత్రిక వ్రాసింది.

పాక్‌ప్రధాని బెదరింపు

బాగ్దాద్ కూటమి రాజ్యాల్లో తీవ్ర అభిప్రాయభేదా లేర్పడ్డట్లు పత్రికలలో వెలువడిన వార్తలు అబద్ధమని, "యీ రాజ్యాలమధ్య సంపూర్ణమైన ఏకీభావం ఉన్నదని పాక్ ప్రధాని శ్రీ సురావర్దీ కప్పిపుచ్చాలని ప్రయత్నించారు.

రహస్యంగా జరుగుతున్న యీ కూటమి సమావేశాలనుగురించి ఊహాగానంగా అబద్ధపు వార్తలు పంపినే ప్రభుత్వం చర్యలు తీసుకోగలదు అని విలేఖరులకు రెండవ పర్యాయంగా సురావర్దీ హెచ్చరిక చేశారు.

పాక్ ప్రధాని ఎంత కొదవన్నా, "విద్రోహ చర్య నివారణ సంఘం విషయం చర్చకు వచ్చినపుడు అభిప్రాయ భేదాలుకలిగినమాట వాస్తవం"అని యీ సమావేశాల్లో పాల్గొంటున్న ప్రతినిధులకు పన్నిహితవర్గాలవారు చెబుతూనే ఉన్నారు.

కమ్యూనిస్టు విద్రోహమేగాక, మరే రాపాయ విద్రోహాలైనా నిరోధించాలి అనిపాకిస్తాన్ సురావర్దీలు చెప్పినట్లు అందుకు బ్రిటన్ అమెరికాలు యీ విద్రోహ నివారణ సంఘం ఒక్క కమ్యూనిస్టు విద్రోహం సంగతి మాత్రమే చూడాలి. అనిఖచ్చితంగా అన్నట్లుయీ వర్గాలవారన్నారు.

రహస్య సమావేశపు చర్చలనుగురించి ఏ పత్రికా విలేఖరైనా పరోక్షంగా వార్తలు పంపితే, అతణ్ణి ఖైదులో పెట్టేస్తాం అని పాక్ విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ విలేఖర్లను హెచ్చరించారు.

నగరంలో శీతజ్వర వ్యాప్తి పరిస్థితి

ఆసుపత్రి రోగుల సంఖ్యలో తగ్గుదల

మద్రాసు, జూన్ 6: ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేషను ప్రైవేటు ఆసుపత్రులలోను చికిత్సబడిన శీత జ్వర రోగుల సంఖ్య బాగా తగ్గుతూ వున్నదని తెలుస్తున్నప్పటికీ ఆయా ప్రాంతాలలో తెలుస్తున్న ఖోగట్టాలబట్టి ప్రతి కుటుంబంలో ఒక రిద్దరు యీరోగానికి గురియై ఉంటున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు డాక్టర్లవద్ద చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య కొంతవరకు విశేషంగానే ఉన్నది.

గత 2 వారాలలో ఆఫీసులు, అంగర్లు పారిశ్రామిక కర్మాగారాలు మొదలైన అన్ని రకాల సంస్థలలో పలువురు పనివారు జబ్బుపడి ఆయా సంస్థల పనులకు కొంత ఆటంకం కలిగింది.

సినిమా ప్రదర్శనాలు ఆలస్యంగా మొదలు పెట్టాలి

సినిమాలలో మధ్యాహ్నం ప్రదర్శనాల నిషేధం ఉంటే దాకా సాయంత్రం ప్రదర్శనాలుకూడా సా 7 గంటలకుముందు మొదలు పెట్టకూడదని ఉత్తరవు చేయాల్సిందని మద్రాసుప్రభుత్వం పోలీసు కమిషనరుకు తెలిపివున్నది.

రాజాముత్తయ్య హైస్కూలు ప్రారంభోత్సవం

మద్రాసు, జూన్ 6: రాజా అన్నామలైపురం రామకృష్ణపురం శాఖలో రాజాముత్తయ్య హైస్కూలు ప్రారంభోత్సవాన్ని, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ 9 వ తేదీ సా॥ 6-00 గంటలకు ఆరంభిస్తారు. యేడు శ్రీ వి. యస్. శ్రీనివాసన్ అధ్యక్షత వహిస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

హైదరాబాదు, జూన్ 6: కంపెనీ కాదనాల సలహాసంఘాధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం యీనాళ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఆయన నిన్న బోధన్‌లో నిజాం చక్కెర ఫ్యాక్టరీని దర్శించారు.

సౌదీ కోస్తాపై ఇజ్రేల్ కాల్పులు

మెక్కావెళ్లే మార్గాలకు ప్రమాదం

న్యూయార్కు, జూన్ 6: ఇజ్రేల్ యుద్ధనౌకలు తమ కోస్తాపై కాల్పులు జరిపాయని ముస్లింల పుణ్యక్షేత్రమైన మెక్కాకు వెళ్లే సముద్రమార్గాలకు, భూమార్గాలకు ప్రమాదం కలుగుతోందని సౌదీ అరేబియా ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదుచేసింది.

"మా ప్రయోజనాలు కాపాడుకోడానికి అవసరమైన చర్యలు తీసుకోనే హక్కు మాకున్నది" అని సౌదీ అరేబియా, యీ ఉభయులకు పంపిన లేఖలలో స్పష్టంచేసింది.

మే 27న మూడు ఇజ్రేలు విధ్వంసక నౌకలు (డిస్ట్రాయర్లు) టాబావద్ద కోస్తాపై కాల్పులు జరిపాయని, ఆ మరునాటి రాత్రి ఆల్‌టుర్ ప్రాంతంలో రెండు విధ్వంసక నౌకలు గంటసేపు పైగా కాల్పులు సాగించాయని, మే 29 న ఒక ఇజ్రేల్ విధ్వంసక నౌక మూడు మోటారు బోట్లు, అకాబా సింధుశాఖలో సౌదీ అరేబియా ప్రాంతీయ హద్దులను అతిక్రమించాయని యీ లేఖల్లో సౌదీ అరేబియా ఆరోపించింది.

సమితి ప్రధానకార్యదర్శికి, మండలి అధ్యక్షునికి ఒకేమాదిరి లేఖలను సౌదీ అరేబియా పంపింది. సౌదీ ప్రతినిధి షేక్ అబ్దుల్లా అల్‌ఖయ్యాల్ పీటిని వారికి అందజేశారు.

ఇజ్రేల్ దురాక్రమణ చర్యలను నిరోధించడానికి సమితి ఘటనాదర్శ తీసుకోవాలని, సౌదీప్రతినిధి కోరలేదు. యీ లేఖలను సమితిలోని 80 మంది ప్రతినిధులకు అందజేయాలని మాత్రమే అడిగాడు.

హోసూరు తిరుత్తని మీవికావు

అన్నా పటాస్కర్ తీర్పు ఒప్పుకొంటాం: శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జూన్ 6:— హోసూరుపై మీకు హక్కులేదు; తిరుత్తని మీదికాదు అని పటాస్కర్ తీర్పుయిచ్చినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ తీర్పును ఆమోదిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీనాళ ఢిల్లీనుంచి తిరిగివస్తూ చెప్పారు.

పటాస్కర్ తీర్పు విధిగా ఆమోదించి తీరవలసింది గాకపోయినా, మేము ఆతీర్పుకు కట్టుబడిఉంటాం. ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాలమధ్య యీ సరిహద్దు తగాదా పరిష్కారం సాధ్యంగానికష్టమైన సమస్య ఏమీ కాదు. తిరుత్తని ఒక్కటే వివాదాస్పదమైన ప్రాంతం అని మద్రాసు ప్రభుత్వం అంటున్నది. హోసూరుపై మాకు హక్కున్నదని, మా హక్కు న్యాయమైనదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంటున్నది. విషయం అంతా పరిశీలించి, హోసూరు మీదగానితిరుత్తణిమీదగానిమీకుహక్కు లేదు అని తీర్పుయిస్తే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ తీర్పును ఆమోదిస్తుంది." అని సంజీవరెడ్డి అన్నారు.

మద్రాసు ప్రభుత్వవాదం యిదివరకే విన్నారు గాబట్టి, పటాస్కర్ జూన్ 15 లోగా తనపని ముగించడం సాధ్యం కావచ్చు. ఇప్పటికి ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవాదం వింటారు. రేపు ఉదయం ఢిల్లీకాండ వెడుతున్నాను. పటాస్కర్ వచ్చేలోగా తిరిగివస్తాను" అని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కాశ్మీర్ లో జనవాక్యం

పాకిస్తాన్‌కుసౌదీరాజు మద్దతు

కరాచి, జూన్ 6: వికట పైశాచ్యాలను కాశ్మీర్ లో దింపి, జనవాక్యం జరపాలనే పాకిస్తాన్ సూచనను, సౌదీ అరేబియా రాజు సమర్థించారు.

పాకిస్తాన్ వార్తాసంస్థ విలేఖరి సౌదీ రాజును కలుసుకొని కాశ్మీర్ సమస్యపై యీ ప్రశ్నలు అడిగాడు.

"జనవాక్యంద్వారా కాశ్మీర్ భవితవ్యాన్ని నిర్ణయించాలని కాశ్మీర్ ప్రజలు కోరడం న్యాయమైనదా, ప్రజాస్వామ్య విహితము అని మీరు అంగీకరిస్తారా?

జవాబు: స్వయంనిర్ణయాధికారం హక్కు అందరూ గుర్తించినదే. యీ హక్కు మూలాధారంగానే ఐక్యరాజ్య సమితి, ఇప్పటి ఐక్యరాజ్యసమితి యేర్పడ్డాయి.

కాశ్మీర్‌లోని యిప్పటి ఉభయ పక్షాల సైన్యాలను తొలగించి, వాటి స్థానే జనవాక్యం జరిగేటంతవరకూ, ఐక్యరాజ్యసమితి సేవలను కాశ్మీర్‌లో దింపాలనే సూచనకు మీరు ఒప్పుకొంటారా?

జవాబు: తప్పకుండా. జనవాక్యం తీసుకొనే సమయంలో రిపబ్లికరాజ్యానికి చెందిన సేనలు ఉండడం అవసరం. అది ఐక్యరాజ్యసమితి సేవ అయితే మరీ మంచిది."

ఒకరితో ఒకరికి పడకుండాఉన్న యీ ముస్లింరాజ్యాలను ఏవాటికైనా ఏకంచేయగల ఆశ ఉన్నదా? అని అడిగగా "ముస్లింరాజ్యాలలో సద్భావం ఉన్నది. ఇందువల్ల అచిరకాలంలోనే యీ రాజ్యాలు ఏకంకావలసిన ఆశ ఉన్నది" అని సౌదీరాజు అన్నారు.

ఇందుకు కొందిగా ముస్లింరాజ్యాల కాండ్ లేటిలో సమావేశం జరపడం మంచిదంటారా అనగా అది అవసరమే నన్నారాయన.

ఆంధ్రప్రదేశ్ అంతటా పోలీసులకు ఒకే దుస్తులు

వచ్చే జనవరినుంచి అమలు: ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 6: వచ్చే జనవరినుంచి, ఆంధ్రప్రదేశ్ అంతటా పోలీసులు ఒకేరకం దుస్తులు ధరిస్తారు. వీరి దుస్తుల్లో తేడాలు తొలగించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది.

ఇప్పుడు ఆంధ్ర తెలంగాణాలలో పోలీసుల దుస్తులు వేరువేరుగా ఉంటున్నాయి. ఈ రెండు కలసి ఆంధ్రప్రదేశ్ యేర్పడినపిదప లగాయతూ, రాష్ట్రమంతటా పోలీసులకు ఒకేరకం దుస్తులు ఉండేట్లు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉన్నది. ఈ దుస్తులవిషయమై ప్రభుత్వానికి అనేక సూచనలు అందాయి. వాటిని పరిశీలించిన మీదట ఇక పోలీసు కానిస్టేబిల్స్ యిప్పుడు తెలంగాణా పోలీసులు ధరించే మాదిరి బూట్లను ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ బూట్లు, యిప్పటివరకు హైదరాబాదు పోలీసులు ధరించిన తెలంగాణాంటివిగా ఉండక, మారి ఆకారంలో ఉంటాయి. వీటిపై యిప్పుడు ఆంధ్రప్రాంతం పోలీసు బూట్లపైనున్న ఎరుపు నీలం పట్టీలుంటాయి. ఈ రకం బూట్లే తేలికగాను సుఖంగాను ఉంటుందని అభిప్రాయపడ్డారు.

కానిస్టేబిల్స్‌కు కారంగు బూట్లు నిర్మర్లు ఇస్తారు. ఆంధ్ర పోలీసులు ఇప్పుడు ధరించే బర్తా (బూట్లు) ఆకర్షణీయంగా లేదని, దానిని ఉపయోగించరాదని నిర్ణయించారు. పోలీసులకిచ్చే బూట్లు తెలంగాణా పోలీసులు ఇప్పుడు ధరించే మాదిరిగా ఉంటాయి. బూట్లు, బూట్ల దగ్గర కట్టే పట్టీలు (జోడుపట్టాలు) కాళ్లకు చుట్టుకొనే పట్టీలు ఇస్తారు.

నిర్మర్లు, పట్టీలు యిచ్చే మూడేళ్ళకు, స్టాక్‌లు, బూట్లు యిచ్చాలనే, అలాగే ఒక ఒకటి ఉంది. హోస్టాల్‌లు, పట్టీలు యిచ్చి చాలా ఖరీదుగాబట్టి, వీటిని మూడేళ్ళకంటుక వచ్చే డబ్బు యింకేవనికైనా ఉపయోగించాలని ఉద్దేశ్యం.

సబ్‌ఇన్‌స్పెక్టర్ల దుస్తులు

సబ్‌ఇన్‌స్పెక్టర్లు స్లాక్‌లు (పంట్లాములు) బుషర్ కోట్లు, గాబర్డీన్ టోపీలు ధరిస్తారు. ఇవి యిప్పుడు తెలంగాణా పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు ధరించే మాదిరివి. ఏవైన ఉత్సవాలప్పుడు, ఓపెన్ కాలర్ జాకెట్ కోట్లు, స్లాక్‌లు క్రాస్‌బెల్టులు, గాబర్డీన్ టోపీలు ధరిస్తారు. ఇప్పుడు ధరిస్తున్న తెలపాగాలంటే టోపీలు ఆ ఉత్సవాల సమయంలో ధరించరు.

ఈ దుస్తుల మార్పువల్ల ప్రభుత్వానికి అదనంగా ఏమీ ఖర్చు తగలదు. ఖర్చులేకుండా దుస్తులు సవిన పద్ధతిలోకి మారతాయి.

ఢిల్లీ విమానానికి కొద్దిలో ఆపదతప్పింది

కేంద్ర ఆర్థిక మంత్రికూడా ప్రయాణం చేశారు

న్యూఢిల్లీ, జూన్ 6: భారతీయ విమాన సర్వీసుకు చెందిన స్కైమాస్టర్ విమానం నిన్న రాత్రి జాగర్‌పూరుమంచి ఢిల్లీకి బయలుదేరబోయే సమయానికి కొద్దిలో ఆపద తప్పింది. ఆ విమానం ప్రతికూలవాతావరణం గల ప్రదేశంలో పోవడంమూలాన కొన్ని నిముషాలు ఆగాలనూ ఉన్నట్లుఉండి దిగబారడం తటస్థించగా విమానంలోఉన్న ప్రయాణీకులు పలువురు ఒకరిమీద నొకరు పడడం సంభవించి చాలా గాబరా పడ్డారు. ఈలోగా విమానం మళ్ళీ దైవవశాత్తున యథావిధిగా ప్రయాణం సాగించగల్గింది. ఈ తొట్రుపాటులో ఎవరికీ తీవ్రగాయాలు కలుగలేదు. విమానం ఢిల్లీకి 1½ గంటసేపు ఆలస్యంగా చేరుకుంది.

విమానం ప్రయాణీకులలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కూడా ఉన్నారు. శ్రీ కృష్ణమాచారి విమానంలో నిన్న రాత్రి యీ అనుభవం పడ్డా యీ వార్త పచివాలయంలో మాయాలుగా తమ పనులను నిర్వహించారు.

బొంబాయిలో శీతజ్వర ఉధృతం

మరి 9 మంది మరణం

బొంబాయి, జూన్ 6: బొంబాయిలో శీతజ్వరం కొంత ఉధృతమైంది. ఈ రోజు మరి తొమ్మిదిమంది మరణించారు. వీరిలో చాలామంది పిల్లలే. వీరితో మొత్తం చనిపోయినవారి సంఖ్య 84 అయింది. ఈ వ్యాధి తగ్గుముఖం పట్టిందని బొంబాయి పురపాలక సంఘ అధికారులు అంటున్నారేకాని మరణ సంఖ్య పెరుగుతోంది. ఈ వ్యాధి నివారణకు కాము తగిన చర్యల నన్నిటినీ తీసికొంటున్నామని పురపాలక అధికారులు తెలుపుతున్నారు. ఈ వ్యాధి గ్రస్తులకు ఆర్థర్ రోడ్ ఆసుపత్రిలో మరో 600 మంచాలను ఏర్పాటు చేశారు. నగరంలో 250 రక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

హైదరాబాదులో 20 మంది రోగులు

హైదరాబాదులోని అంటువ్యాధుల ఆసుపత్రిలో నిన్న మరి ఎనిమిదిమంది చేరారు. వీరిలో ఇంతవరకూ శీతజ్వరం సోకినవారి సంఖ్య ఇరవైఅయింది.

నిన్న చేరిన ఎనమండుగురిలోనూ ఐదుగురు నాంపల్లిలోని హోటల్ ఉద్యోగులు. మిగతా ముగ్గురిలోనూ ఒకరు నగర పరిసరాలలో ఉన్న కార్ఖానాకు చెందిన వారు. మంగళవారం నాడు ఆసుపత్రిలో ప్రవేశించినవారిలో ఇద్దరు మద్రాసునుంచి, ఒకరు బొంబాయినుంచి వచ్చినవారున్నారు. మిగతావారు ఇక్కడివారే. వారి వారి పరిస్థితి నయం కొంటోంది.

నగరపాలక సంఘం వారి ఆరోగ్య సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసికొంటున్నారనీ, ఆందోళన చెందవలసిన అవసరం లేదనీ పాలక సంఘం ప్రకటించింది.

శీతజ్వర పీడితుడైన ఒక వ్యక్తికే ఇంతవరకూ స్థానిక అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చారనీ, మద్రాసునుంచి వచ్చిన రోగులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని సికింద్రాబాదు నగర పాలక సంఘం తెలియచేస్తోంది. ఒక వ్యక్తిని తప్ప, మరా ఆసుపత్రినుంచి విడుదల చేస్తారట.

బోయగూడాలోని ఆసుపత్రిలో శీతజ్వర పీడితుల చికిత్స కోసం కనుఏర్పాటు చేశారనీ, రోగుల కథనాలు ఆందోళనకు గురిచేస్తున్నాయనీ, ఆ రోగులకు ఇరుగుపొరుగు వారికి ఏర్పాట్లు మాత్రం చేశారనీ, రోగి చిహ్నాలు ఉన్న పందర్భాలను వెంటనే అధికారులకు తెలియచేయడం లేదనీ ప్రజలు తెలియజేస్తున్నారు. సికింద్రాబాదు నగరంలో ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తరలించడం వల్ల వ్యాధి వ్యాపించే ప్రమాదం ఉన్నదనీ, ఆ ప్రదేశాలలో ఉన్నవారు ఆందోళనకు గురవుతున్నార

హైదరాబాదు హిందీ ప్రచారసభ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 5: హైదరాబాదు హిందీ ప్రచారసభ ఈ ఏడాది మే నెలలో జరిపిన ప్రవేశ ప్రథమ, మధ్యమ, ఉత్తమ, విశారద పరీక్షలలో ఈ క్రింద నూచించిన రెజిస్టర్ సంఖ్యలు కలిగిన అభ్యర్థులు ఉత్తీర్ణులు అయ్యారని పరీక్షామంత్రి శ్రీ రాజకిశోర్ పాండే ప్రకటిస్తున్నారు.

ప్రవేశ

మొదటి తరగతి: 56 60 67 70 82 82-ఎ 83 84 85 87 88 89 90 91 92 93 94 95 96 97 98 100 104 115 116 121 125 128 130 131 132 134 135 137 138 142 143 151 152 154 155 160 162 172 173 174 175 177 179 180 181 184 185 186 187 191 192 194 195 196 213 225 226 241 244.

రెండవతరగతి: 2 7 8 11 14 23 26 28 31 39 49 50 53 55 59 69 72 74 76 79 80 81 86 105 106 109 110 111 122 123 126 127 136 140 141 149 158 159 176 178 182 188 193 198 199 204 205 211 214 219 221 222 223 224 228 232 234 235 236 238 239 240 243.

మూడవ తరగతి: 1 3 4 5 6 9 10 13 15 17 18 20 22 24 27 29 32 33 34 35 36 38 41 42 43 45 46 47 51 54 57 62 64 68 69 78 102 103 113 117 118 119 129 133 145 148 150 163 167 168 188 202 203 207 215 220 227.

ప్రథమ

మొదటి తరగతి: 9 15 30 31 47 52 61 165 841.

రెండవతరగతి: 8 8 10 13 14 20 28 39 46 48 50 64 టు 67 70 71 82 83 84 87 88 91 92 97 135 144 159 166 168 టు 172 174 194 204 214 238 266 271 274 278 280 282 294 294 295 314 317 318 328 335 340.

మూడవతరగతి: 1 4 6 7 11 12 16 21 టు 24 27 29 32 33 35 36 37 40 49 51 53 54 55 57 58 60 61 62 66 68 72 టు 75 77 టు 80 85 86 94 95 96 98 101 102 103 107 109 110 136 టు 139 143 184 186 145 150 154 టు 157 160 161 176 టు 180 182 189 190 191 193 198 206 209 228 225 230 232 237 248 251 254 టు 257 259 261 263 264 265 267 269 270 272 273 276 277 286 285 287 288 289 291 293 [illegible] టు 305-307 [illegible] 316 319 320 324 325 327 330 [illegible] 337 338.

మధ్యమ

మొదటి తరగతి: 69 181 186 [illegible] 37 379.

రెండవ తరగతి: 4 7 22 [illegible] 41 51 75 79 111 137 138 152 157 [illegible] 144 145 146 147 148 149 151 [illegible] 164 165 170 171 175 180 181 [illegible] 183 184 185 187 188 194 [illegible] 197 201 224 237 [illegible] 254 255 257 262 265 [illegible] 273 274 [illegible] 310 311 318 314 317 328.

మూడవ తరగతి: 1 5 6 10 11 14 15 17 18 20 23 26 29 30 31 33 34 36 42 45 47 48 49 50 53 55 56 58 61 63 64 69 70 72 74 75 77 78 80 81 83 87 91 93 94 100 101 102 103 105 106 109 110 112 116 117 118 120 121 122 133 136 137 142 149 162 169 177 180 211 212 214 221 226 227 233 252 253 258 259 266 271 279 284 290 297 299 309 311 319 326 328 332 340 361 362 364 365 367.

మూడవ తరగతి: 1 2 4 6 11 16 19 24 27 29 32 34 36 37 40 41 50 52 53 54 56 57 61 62 63 66 67 75 81 82 83 84 88 89 90 93 95 97 99 103 105 106 109 110 111 123 126 127 130 131 132 135 140 144 145 148 161 167 170 171 172 174 181 182 184 191 192 195 198 199 200 202 203 204 205 206 207 208 209 213 216 217 220 223 224 225 230 231 232 234 235 240 242 248 249 250 254 255 256 257 262 263 269 270 272 275 277 280 281 282 283 285 286 296 298 300 303 308 310 313 315 317 322 323 324 325 329 331 337 339 342 343 345 348 349 350 354 366 368 369 371.

విశారద

మొదటి తరగతి: 52.

రెండవ తరగతి: 5 14 21 30 88 93 94 104 134 144 154 173 186 187 198 221 226 232.

మూడవ తరగతి: 2 4 10 12 13 15 19 25 26 28 42 54 61 62 63 67 73 74 75 76 82 84 85 86 87 90 91 92 97 98 99 100 101 102 103 107 108 109 110 111 113 118 120 122 127 129 135 137 140 149 153 155 158 160 164 174 178 194 195 196 197 202 203 204 205 210 213 218 224 225 227 229 230 231 233 235 236 239 240 241 242 258 259 262.

రాయలసీమ ప్రాంత ఇంటర్ ఫలితాలు

వాల్తేరు, జూన్ 3: రాయలసీమ ప్రాంతానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం తరఫున మద్రాసు విశ్వవిద్యాలయం గత మార్చి, ఏప్రిల్‌లో నిర్వహించిన ఇంటర్ పరీక్షలలో దిగువ క్రమ సంఖ్యలుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

పార్టు 1

20619 624 625 626 627 631 632 633 640 641 744 748 749 751 759 764.

పార్టు 2

20644 763.

పార్టు 3

20645 646 649 650 657 658 659 663 664 665 667 672 674 677 678 680 682 685 695 698 700 707 708 715 717 726 731 738 740 744 762 766.

20752, 758 క్రమసంఖ్యల ఫలితాలు నిలిపివుంచారు. మార్కులు తెప్పించుకోదలచినవారు రు 5 చొప్పున 2 మని యార్డరు ద్వారా పంపాలి.

పాక్‌లో భారతీయ ఉద్యోగుల అరెస్టు

ఆరుగురు సాక్షుల విచారణ పూర్తి

కరాచి, జూన్ 5: పశ్చిమపాకిస్తాన్‌లోని భారత డిప్యూటీ హైకమీషనరు కార్యాలయంలోని ఇద్దరు భారతీయోద్యోగులను, మరి ముగ్గురు భారతీయులను అరెస్టు చేయడంపై ఇంతవరకు ఆరుగురు సాక్షులను విచారించారు. ఈ విచారణను లాహోర్ జిల్లా న్యాయాధిపతి శ్రీ మజాదీ అలంగిర్ జరుపుతున్నారు.

రాయబార కార్యాలయానికి చెందిన వల్ల ఈ విచారణలో భారతీయులు పాల్గొనడంలేదు.

[illegible] పత్రిక ఇలా ప్రచురించింది. [illegible] ఉద్యోగులను అరెస్టు చేసిన [illegible] ఒక దుకాణ యజమాని శ్రీ మంసుద్దీన్‌ను ముందుగా విచారించారు. ఆతడు ఇలా చెప్పాడు. "తమ ఇద్దరుగురూ సంతోషంతో ఉండగా పోలీసుస్టేషన్‌లో చూశాను. వీరిని స్టేషనుకు ఒక సబ్ ఇన్‌స్పెక్టరు తీసికొనివచ్చాడు. ఈ ఇద్దరుగురు భారతీయులూ ఒక కారులో వచ్చి, దుకాణానికి కొద్దిగజాలదూరంలో కారును నిలిపారు. ప్రజలు తిరగడానికి అడ్డంలేకుండా, కారును ఆ ప్రక్కన్నే పెట్టమన్నారు. కొంతసేపటి తరువాత ఒక పోలీసు వచ్చి, ఆ కారును మరోచోట నిలపమన్నాడు. కాని భారతీయులు ఈ పోలీసుమాటను ఏమీ లెక్కచేయలేదు. అంతలో మరో పోలీసు వచ్చాడు. కాని ఈ ఇద్దరుగురూ అతనిని ఎగతాళిచేస్తూ, కాదీతనంగా ప్రవర్తించారు. వీరి ప్రవర్తన సభ్యంగా లేనందువల్ల బహుశ వీరు మత్తులో ఉండవచ్చు ననుకొన్నాను. వారే వీరు దూరంగా ఉండడంవల్ల, మద్యం వాసన తెలియలేదు. అంతలోనే గోమల్పండి పోలీసు స్టేషన్ అధికారి శ్రీ అస్లాం ఖాన్, వచ్చి, కారును వేరేచోటపెట్టి దుకాణంలో కూర్చోమని భారతీయులను కోరాడు. కాని ఆయనను కూడా వీరు ఎగతాళి చేశారు. పైగా తమలైసెన్సులను చూపడానికీ, తమ పేర్లు చెప్పి, వివరాలనీయడానికీ కూడా వీరు ఒప్పుకోలేదు. అప్పుడుఆయనవీరిని అరెస్టుచేసి, తన వెంట స్టేషన్‌కు రమ్మన్నాడు, పోలీసు స్టేషనుకు నేను జిల్లేడరికి ఈ ఇద్దరుగురూ కుర్చీలలో కూర్చున్నారు. తమ వివరాలను ఈయడానికి వీరు అంగీకరించడం లేదు. ఆసమయంలో వీరందరి చేతులకూ లేడీలు ఉన్నాయి. కొంతసేపయ్యాక, తన పేరు నేతి లేక రాజన్ అని ఒకరు మాత్రం తమ పేరు చెప్పాడు. అనంతరం వీరిని గుర్రపు బళ్లలో ఆసుపత్రికి తీసికొని వెళ్ళారు".

రెండవ సాక్షియైన ఒక స్థానిక విలేఖరి ఇలా చెప్పాడు. "నేను భారతీయులతో కలిసి ఒక ఆసుపత్రి వైద్యుని వద్దకు వెళ్లాను. ఆయన వీరిని పరీక్షించడానికి ముందట్లో అంగీకరించలేదు. ఆఖరుకు తెల్లవారుఝామున రెండున్నరకుపరీక్షించారు. ఈపరీక్ష అయ్యాక, భారతీయ డిప్యూటీ హైకమీషనరు స్టేషన్ అధికారి హోదాలో మాట్లాడారు. అనంతరం వీరి సైనికురిని [illegible] వేశారు."

మార్షల్ దీవుల్లో అమెరికా ధర్మకర్తృత్వం

అణ్వస్త్ర పరీక్షల ఫలితాలు తెలుపనందుకు శ్రీ కృష్ణమీనన్ నిశిత విమర్శ

న్యూయార్కు, జూన్ 5: అణ్వస్త్ర పరీక్షలకు, ఉదజని అస్త్రపరీక్షలకు, మార్షల్ దీవులను, అమెరికావాడుతూవుండటాన్ని, భారతప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ నేడు సమితి ధర్మకర్తృత్వ సంఘంలో తీవ్రంగా విమర్శించారు.

ముందు కాలంలో ఈ దీవులను, ఈ అమెరికావారు, ఈపరీక్షలకు వాడరనే హామీ గూడా ఎక్కడా కన్పించడం లేదని ఆయన అన్నారు.

పసిఫిక్ మహాసముద్రంలో వున్న ఈ దీవులమీద అమెరికా ధర్మకర్తృత్వం చలాయిస్తోంది. వీటి వైశాల్యం 80 లక్షలచ॥ మైళ్ళు. బికినీ, ఎనివెటోక్ దీవులు, ఈదీవులకు చెందినవి. ఇక్కడే అమెరికా తన బాంబులను పరీక్షచేసింది. ఇంకా ఇక్కడ పరీక్షలను సాగించాలనే పద్ధతిలోనే అమెరికా ఉన్నట్లు కన్పిస్తున్నదని శ్రీ మీనన్ ఈ తేదు ప్రసంగంలో అన్నారు.

శ్రీ మీనన్ ఈలా అన్నారు: ఈ దీవుల్లో మైక్రోనేషియన్‌లు వుండనీయండి; అమెరికావాళ్లు వుండనీయండి; మరి ఎవ్వరన్నా వుండనీయండి; ఏమైనా, ఆ దీవులు, అక్కడ వుండే వాళ్లే నివాసస్థానాలు. అటువంటిచోట ఈ పరీక్షలు చేయడం, చెయ్యాలని కోరడం, ధర్మకర్తృత్వపు బాధ్యతలకు ద్రోహం చెయ్యడమే అవుతుంది.

ధర్మకర్తృత్వప్రాంతాల్లో పరీక్షలు సాగించవచ్చా?

"అణ్వస్త్ర పరీక్షలు సాగించడం, సవ్యమూ, అపసవ్యమూ? అన్న చర్చ ఇప్పుడు అనవసరం; ఇక్కడ సభ్యులు ఆ ప్రశ్న తీసుకురా నక్కరలేదు. అయినా అమెరికా ప్రతినిధి తాము సర్వసభ్యులలోకానికి ఈ పరీక్షలు చేసి, ఏదో ఒకరకమైనదన్నామంటూ మాట్లాడారు. అది అప్రస్తుతం. ప్రస్తుతం ఇది: ధర్మకర్తృత్వ ప్రాంతాలలో ఈ అణ్వస్త్ర పరీక్షలు, అవి, సాగించవచ్చా? ఇది అసలు ప్రశ్న.

"మార్షల్ దీవుల్లో అమెరికా హైకమిషనర్‌గా పని చేస్తున్న శ్రీ లేమాన్ కుర్కర్, ఇక ఇప్పుడు బికినీ, ఎనివెటోక్ దీవుల నివాసయోగ్యాలుగా తయారైనాయని, అక్కడనుంచి పరీక్షలప్పుడు, తరలింపబడిన జనం తిరిగి అక్కడికి రావచ్చునని, ఒక ప్రకటన చేశారు.

"ఇటువంటి అధికారుల ప్రకటన అంటే నాకు వున్న గౌరవం, సుర్యాదపమిటో, చెప్పతరం కాకుండగా వుంటూ వుంటుంది. అసలు అమెరికా శాస్త్రవేత్తలు చెబుతున్న మాటలంటేనే ఆ గౌరవం, పూర్తిగా పోగొట్టుకోవలసి వుంటుంది. వారిలో ఒకరి మాటకు, ఇంకొకరి మాటకు, సంబంధం వున్నట్లు ఎక్కడా కన్పించదు. ఒకరు అవుననంటే, ఒకరు కాదంటారు.

దీనికి తోడు హిరోషిమా, నాగసాకీల అనుభవం ఇంకా అట్లాగే వుంది. అటువంటి సందర్భంలో బికినీ, ఎనివెటోక్‌లు, నివాసయోగ్యాలుగా సిద్ధం అయినాయంటే నమ్మడం ఎట్లా? ఇందులో ఏది నిజమో, ఏది కాదో, తెలియకుండా వుంది. అది నేను తెలుసుకోగోరుతున్నాను.

అనుమానాలు చెబుతున్నాను

"ఇక్కడ నేను పిడివాదం ఏమీ చెయ్యడంలేదు కాని మాకు వుండవలసిన అనుమానాలు మాకువున్నాయి. శాస్త్రవేత్తల భావాలు వున్నాయంటే, అవి నమ్మడానికి వీలుగా లేవు. అన్నీ సుమారు భావాలే. అందులోనూ ఎన్నో దాపరికాలు; ఎన్నో ఒద్దీలు; ఒత్తిళ్లు. అందుచేత అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పుడు బికినీ దీవులు వున్నాయి. అక్కడి అణుధార్మిక శక్తి విపరీతపు పోకడలు పోకుండా, దానిని, అమెరికా తుడిచివేసిందా? కడిగివేసిందా? అయితే, ఆ జరిగిందేమిటో, ఎట్లాజరిగిందో, ప్రపంచానికి తెలియకుండా వుండి.

ధర్మకర్తృత్వ ప్రాంతాల్లో ప్రత్యేకాధికారాలు లేవు

"ధర్మకర్తృత్వపు ప్రాంతాలకు సంబంధించి నంతవరకు, ఏ ఒక్క రాజ్యానికి ప్రత్యేకాధికారాలంటూ లేవు. ఇది మాభావం; మాగట్టి అభిప్రాయం. ఈసంఘంలో సభ్యత్వం వున్న, గ్యాతిమేలా, హైతీ, సిరియా, బర్మా, రష్యా, చైనా, భారత దేశాలకు, ఎక్కడా ఈ ధర్మకర్తృత్వపు పెత్తనాలులేవు. ఆస్ట్రేలియా, న్యూజిలాండు, బెల్జియం, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలకు వున్నాయి. అయితే, ఈరాజ్యాలకు పెత్తనం వున్నదని, ఆరాజ్యాలకు లేదని, ఆధర్మకర్తృత్వపు ప్రాంతాలకు సంబంధించి నంతవరకు, బాధ్యతల్లో తేడా ఏమీ రావడంలేదు. వారిబాధ్యతలు, వీరిబాధ్యతలు, అన్నీ, ఒకటే. ఈ సంఘం ఒకసమష్టివ్యవస్థ వంటిది. అందుచేత, బాధ్యతలు గూడా సమష్టి బాధ్యతలే అవుతాయి.

కొన్ని హక్కులువున్నాయి కాని ఇన్ని హక్కులు లేవు

"ఇప్పుడు అమెరికా మార్షల్ దీవుల్లోని జనంతో ఏదో ఒప్పందం వ్రాసుకుందనీ వింటున్నాము. ఒప్పందాలు పూర్తిగా అక్రమం అనను. కాని ధర్మకర్తృత్వపు సమాధానం క్రింద, ఎటువంటి ఒప్పందాలు చేసుకోవచ్చు, ఎటువంటివి చేసుకోకూడదు? పరిశీలించవలసిందిగా మాత్రం కోరతాను. ఈ విషయంలో అమెరికా హైకమిషనర్ గాని, ఇక్కడ అమెరికా ప్రతినిధి శ్రీ మేహన్ సియర్స్‌గాని, మనకు, దీన్ని గూర్చి చెప్పింది ఏమీ కన్పించదు. ఆ ఒప్పందంలో "వాడకం హక్కులు" అనేమాట వుండిటట; ఆ హక్కులను, ఆ ప్రజలు, తమ అమెరికా వారికి దత్తం చేసినందుకు, వారికి, వీరు, 50 వేల డాలర్లు డబ్బు చెల్లించారట. ఒక రాజ్యానికి ఒక ప్రాంతం మీద, ధర్మకర్తృత్వపు పెత్తనాన్ని అప్పగించినప్పుడు కొన్ని హక్కులు లభిస్తాయి; కాని ఇన్ని హక్కులు - ఇట్లా డబ్బు పెట్టి హక్కులను కొనుక్కునే హక్కులు మాత్రం లేవు. అందువల్ల, ఇప్పుడు పెత్తనం చేస్తున్న రాజ్యం, ఆ పెత్తనంలో వున్న జనులకు, ఏమన్నా డబ్బును ఇస్తే, అది వారిని బాధ పెట్టేందుకు ఇచ్చిన పరిహారం అవుతుందే గాని, మరేమీ, లేదు. అంతేగాని అందులో అమెరికా, అక్కడి ప్రజలు కొన్నిహక్కులను అనుభవించడం అంటూలేదు. హక్కులు ప్రజలవి. అయితే ఇక్కడ ప్రజలు ఇంకా స్వయంపాలన దక్కుత్వం వున్నవాళ్లుగా తేలలేదు. అమెరికా వారికి ఆ దక్కుతత్వమున్నట్లు అంగీకరించడం లేదు. తమ నిశాను పాలించుకోడానికి దక్కుతలేనివాళ్లు, ఆ ప్రజలైనప్పుడు, ఏదో హక్కులను అమ్మే దక్కుత వారికి ఎక్కడినుంచి వచ్చి పడుతుంది? ఇది చాలా కష్టమైన విషయంగా కన్పిస్తోంది. ఆ ప్రజలకు, వారిని వారు పాలించుకోగల దక్కుతలేదా? కాని ఇంకొకరు, హక్కులను అమ్మే, దక్కుత, వారికి వున్నదా? ఇది పొసగదు.

ఎన్నిఒప్పందాలు జరిగినా ఆ ప్రాంతంస్థాయి మారదు

"అందువల్ల భారతదేశం ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకుంది. ఎన్ని ఒప్పందాలు వ్రాసుకున్నా, వ్రాసుకోవచ్చు; వాటివల్ల, ఆ ప్రాంతం స్థితి, స్థాయి, మారవు. అదికాక ఇక్కడ భూమిని కొనడం అంటూ లేదు. కేవలం లీజుగా కొంత సొమ్ము చెల్లించడం జరిగింది. అది ఎందుకు జరిగిందో, భగవంతుడికి తెలియాలి. కాని ఇందువల్ల అమెరికాకు, ఈ ధర్మకర్తృత్వ ప్రాంతానికి వున్న సంబంధాలలో ఎటువంటి మార్పు రావడంలేదు. ఆ సంబంధాలకు, దీనికి, ఏమీ సంబంధంలేదు. ఆ ప్రజల హక్కులు ఆ ప్రజలివి. వాటి ఎట్లుబడితే, అట్లా తేల్చుకోగల శక్తి వారికి వుంది. అదికాక ఎవరు, ఎటువంటి, ఒప్పందాన్ని చేసుకున్నా, అది, ధర్మకర్తృత్వపు ఏర్పాట్లకు లోబడివుండాలి. అందుకు భిన్నంగా ఏమి జరిగినా చెల్లదు.

"ఇంతకీ అమెరికావారు మార్షల్ దీవుల ప్రజలచేత వ్రాయించుకున్న కాగితం ఏమిటో చూద్దామని చాలా ప్రయత్నం చేశాను. కాని నా ప్రయత్నం ఫలించలేదు. నిజానికి, అటువంటి కాగితాలను సమితిలో రిజిస్టరు చెయ్యాలి. అమెరికా అట్లా చెయ్యలేదు. సమితికార్యాలయం గూడా ఈ విషయంలో అశ్రద్ధ చేసిందనే అనాలి. ఈ విషయాన్ని గురించి, మొన్న గురువారంనాడు, సమితి కార్యదర్శికి నేను ఒక ఉత్తరంగూడా వ్రాశాను. అమెరికావారు అటువంటి ఒప్పందాన్ని దీన్నీ తమదగ్గర పెట్టలేదని రిజిస్టరు చెయ్యలేదని సమితి కార్యదర్శి నాకు వ్రాశారు. అంతకు మించి ఆ ప్రత్యుత్తరంలో తెలుసుకోదగింది ఏమీలేదు. అంత జాగ్రత్తగా సమితికార్యదర్శి ఈ ప్రత్యుత్తరాన్ని పంపించారు.

భద్రతామండలి చూడాలి గాని అమెరికా కాదు

"ఇప్పుడు ఈ మార్షల్ దీవులు కీలకప్రాంతాలన్నవాదాన్ని వింటున్నాము. ఆ దీవులు కీలకప్రాంతాలయినంతమాత్రంచేత ధర్మకర్తృత్వ పద్ధతివల్ల కాకేలభాలు వాటికి కాకుండా పోవాలని ఎక్కడా లేదు. పైగా అమెరికా ప్రతినిధి శ్రీ సియర్స్ ఈ వ్యవహారంలో ప్రపంచం శాంతి భద్రతలు ఇమిడివున్నాయంటున్నారు. అట్లాఅయితే అది భద్రతాసంఘం చూడవలసినవ్యవహారం అవుతోంది. అంతర్జాతీయ శాంతిభద్రతల సంగతి నిర్ణయించవలసింది అమెరికా కాదు; భద్రతామండలి. ఆ దాతృత్వ ఆ మండలికిలేప్పుడు మరి యెవ్వరికి లేదు.

అమెరికా, ఈ దీవులను "నిరవధికంగా వాడుకోడానికి" వీలుగా, కాగితం వ్రాయించుకున్నది అంటున్నారు. అంటే ఈ ధర్మకర్తృత్వం పూర్తి అయిన తర్వాతగూడా ఈ హక్కును వెల్లించుకుంటుందని అర్థం చేసుకోవలసి వస్తోంది. అక్కడ ధర్మకర్తృత్వం పూర్తిఅయిన తర్వాతగూడా అధికారాన్ని నలాయించాలని చూస్తున్న ఈ ప్రయత్నాన్ని సభ్యదేశాలుగా, మనం సహించడం ఎట్లాగో నాకు తెలియకుండావుంది. ఇప్పుడు "ఈనిరవధికోపయోగం" అనే మాట వాడకానికి విశేషణమా? కాలానికా? ఈ ప్రశ్నకు జవాబు కావాలి. అమెరికా ఈ ఒప్పందం చేసుకున్నందుకు, మేము ఇందులో ఎవర్ని కించిందడంలేదు. కాని పనిచేస్తున్న పద్ధతిమాత్రం భయం కల్గించేదిగా వుంది. పైగా ఇదే ఇంకొకరికి మార్గదర్శకంగా తయారై, అంతిమ్య వ్యవహారాన్ని దోషాలపాలు చేస్తుంది. అందుకు గూడా మేము భయపడుతున్నాము. ఈ విషయాన్ని ఇట్లు అర్థం చేసుకుని వున్నట్లయితే అమెరికా, ఇంకో విధంగా నడిచి వుండేది. అందులో నాకు అనుమానం ఏమీలేదు. ప్రపంచంలో, ధర్మకర్తృత్వం నెరపుతున్నవారికి, ఆ ధర్మకర్తృత్వపు ప్రాంతం యొక్క ప్రభుశక్తిని తొలగించే అధికారం, ఎక్కడా, లేదు.

సియర్స్ భాషణం

అమెరికా ప్రతినిధి శ్రీ సియర్స్, శ్రీ మీనన్‌కు, సమాధానం ఇద్దామని లేచి, తాను, శ్రీ మీనన్ ప్రసంగాన్ని, పూర్తిగా పఠించి, అప్పుడు, పూర్తి సమాధానం ఇస్తామన్నారు. "అయితే ఇప్పుడు ఈ మాటమాత్రం చెప్పదలచుకున్నాను. శ్రీ మీనన్ చెప్పిన మాటల్లో కొన్ని తప్పులు వున్నాయి. ఆ తప్పులను తొలగిస్తే, మా భావాలకు, శ్రీ మీనన్ భావాలకు వున్న సాన్నిహిత్యం అందర్నీ ఆశ్చర్యం పాలు చేస్తుంది. శ్రీ మీనన్‌కు గూడా ఆశ్చర్యం కల్గుతుంది. అని అన్నారు.

శ్రీ మీనన్ ఇందులో తొలగించవలసింది ఏమీలేదు. ఈ విషయంలో అమెరికా వైఖరి అంతా ఏకోన్ముఖంగా వున్నట్లే, భారతదేశం భావిస్తోంది. ఇది అంతా ఏమిటో, గూఢంగా వుంది.

శ్రీ సియర్స్: శుక్రవారంనాడు ఈ సభకురండి. అప్పుడు మీకు సుఖాన్ని కల్గిస్తాము.

నిరాయుధ చర్చల్లో ప్రవేశించాలని లేదు

భారతవైఖరి: కృష్ణమీనన్ వివరణ

న్యూయార్క్, జూన్ 5: "నిరాయుధీకరణ సమస్యపై సమితి ఉపసంఘం యిప్పుడు కొనసాగిస్తున్న చర్చలలో, 'దూరాలని' భారత దేశం అనుకోడంలేదు"అని భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ చెప్పారు.

ఈ ఉపసంఘానికి ఏదైనా నివేదిక పంపవచ్చునని భారత ప్రభుత్వానికి సూచించడమైంది కాని భారతప్రభుత్వ అభిప్రాయాలు అందరికీ తెలిసిన వేగమనే నివేదిక పంపడంవల్ల ప్రయోజనమేమీ ఉండదని మీనన్ అన్నారు. ప్రస్తుతం నిరాయుధ ఉపసంఘం సమావేశానికి హాజరయ్యే సంకల్పమేమీ తనకు లేదని కూడా ఆయన చెప్పారు.

సమితి నిరాయుధీకరణ ఉపసంఘం సమావేశానికి తమ ప్రతినిధిని రానివ్వవలసిందిగా భారతప్రభుత్వం ఆ ఉపసంఘాన్ని అడగిందని, ఉపసంఘం యింకా యే సంగతీ చెప్పలేదని, అభిజ్ఞవర్గాలవారు చెప్పినట్లుగా యింత్రతం లండన్‌నుంచి రాయిటర్ విలేఖరివార్త పంపాడు.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ నిన్న ఉపసంఘ సమావేశంలో మాట్లాడుతూ, తమ ప్రభుత్వాభిప్రాయాలేమిటో తెలపడానికి భారత ప్రతినిధిని ఆహ్వానించాలని చెప్పడం, భారతప్రభుత్వ అభ్యర్థనను సోవియట్ ప్రభుత్వం బలపరచడమేనని ఈ విలేఖరి పేర్కొన్నాడు.

భారత ప్రభుత్వం మే నెలలో, న్యూయార్క్‌లోని సమితి కార్యాలయానికి యీ అభ్యర్థన పంపిందట; అక్కడినుంచి దానిని సమితిఉపసంఘానికి పంపారు.

భారతప్రతినిధిని ఆహ్వానించాలా లేదా అనే విషయం, యీ ఉపసంఘంలోని ఐదురాజ్యాలు ఏకగ్రీవంగా నిర్ణయించాల్సి ఉంటుంది. అధిక సంఖ్యాకులు ఒప్పుకొంటే చాలదు. ఇందులోని ఐదు రాజ్యాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, రష్యాలు.

జపాన్, నార్వే, యుగోస్లావియా, భారత దేశాలు సహా అనేక దేశాలు సమితి ఉపసంఘానికి నిరాయుధీకరణ సమస్యపై ప్రతిపాదనలు పంపాయి. ఈ ప్రతిపాదనలను వివరిస్తూ నివేదికలు పంపవలసిందిగా యీ దేశాలను ఉపసంఘం కోరింది. భారతదేశం తప్ప తతిమ్మాదేశాలు వివరణలతో నివేదికలు పంపాయి. నిరాయుధసమస్యపై భారతి అభిప్రాయాలను ఖుర్దున వివరించడానికి తమ ప్రతినిధిని రానివ్వవలసిందిగా భారతప్రభుత్వం అడిగిందట అమెరికా ప్రతిపాదనలలో చాలా భాగం భారత అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్నాయి గాబట్టి భారత ప్రభుత్వం యీ విధంగా అడగటం చాలా ముఖ్యమైన విషయంగా అభిజ్ఞులు భావిస్తున్నారు.

క్రితం జూలైలో మీనన్ నిరాయుధ సమస్యపై భారతప్రభుత్వ అభిప్రాయాలను తెలుపుతూ సమితికి అందజేసిన నివేదికలో అణ్వస్త్రపరీక్షలపై నిషేధం పెట్టాలని కోరడమైంది. ఇంకా యితర సూచనలనేకం ఉన్నాయి. అణ్వస్త్ర పరీక్షలకు పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించకపోయినా మిగతా భారత సూచనలు అమెరికా భావాలకు దగ్గరిసా ఉన్నాయట. భారత సూచనలు ఇవి: అణ్వస్త్రాలను తయారుచేయడానికి అవసరమైన పదార్థాలేవీ ఎవరికీ అందజేయరాదు.

(2) అణ్వస్త్రాల ఉపయోగం త్యజిస్తున్నామనడానికి సూచనగా, ఆ అస్త్రాలు కలిగిన రాజ్యాలు-తయారు చేసిన అస్త్రాలలో కొన్నింటిని విప్పివేసి, ఆ అణుపదార్థాలను శాంతి ప్రయోజనాలకు వినియోగించాలి.

(3) సైనిక వ్యయంలో కొంత తగ్గింపు జరగాలి.

(4) అణ్వస్త్రాలలో వ్యాపారం జరపని, ఏ దేశాలకు యీ అస్త్రాలను సరఫరా చేయబోమని అణ్వస్త్ర సంపన్నమైన రాజ్యాలు హామీ యివ్వాలి.

(5) నిరాయుధీకరణకు ప్రధాన పక్షాలయిన అమెరికా రష్యాలు-సమితి ఉపసంఘంలో తమ సభ్యత్వానికేమీ భంగంలేకుండ ముఖాముఖి సంప్రదింపులు జరుపుకోవాలి.

(6) ఈ నిరాయుధీకరణ ఉపసంఘంలో, ప్రపంచానికి వీలైనంత ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలి.

స్టాసెన్, జోరిన్‌లు చాలా సార్లు కలుసుకొని మాట్లాడడంతో, భారత ప్రభుత్వ సూచనలలో ఒకటైన ముఖాముఖి సంప్రదింపులు-అమెరికా రష్యాల మధ్య ప్రారంభమైనట్లేనని పరిశీలకులు అంటున్నారు.

ఈ ఉపసంఘంలోని ఐదు రాజ్యాలు సదుద్దేశంతో నే ఒప్పందం, ప్రపంచంలో సైనికంగా శక్తివంతమైన మిగతా రాజ్యాలకు కూడా అంగీకార యోగ్యంగా ఉండాలని యిదివరకే అమెరికా ప్రతినిధి చెప్పారు గాబట్టి, భారత ప్రభుత్వం, ఆ అభిప్రాయాలు అందరికీ తెలిసిన వేగమనే నివేదిక పంపడంవల్ల ప్రయోజనమేమీ ఉండదని మీనన్ అన్నారు. ప్రస్తుతం నిరాయుధ ఉపసంఘ సమావేశానికి హాజరయ్యే సంకల్పమేమీ తనకు లేదని కూడా ఆయన చెప్పారు.

సమితి నిరాయుధీకరణ ఉపసంఘ సమావేశానికి తమ ప్రతినిధిని రానివ్వవలసిందిగా భారతప్రభుత్వం ఆ ఉపసంఘాన్ని అడగిందని, ఉపసంఘం యింకా యే సంగతీ చెప్పలేదని, అభిజ్ఞవర్గాలవారు చెప్పినట్లుగా యింత్రతం లండన్‌నుంచి రాయిటర్ విలేఖరివార్త పంపాడు.

సంపూర్ణ నిరాయుధీకరణ అణ్వస్త్ర పరీక్ష

ఐక్యస్పష్టీకరణ: కృష్ణమేనన్ భేదోపాయం ఉన్నదని

వాషింగ్టన్, జూన్ 5: నిరాయుధీకరణ వ్యవహారం భాగంగా అణ్వస్త్ర పరీక్షలను నిషేధించడానికి తనకు వంటి అభ్యంతరమూ లేదని, ఈ పరీక్షలను ఆపించి, ప్రపంచానికి చెందుతున్న ఆందోళనను తగ్గించాలనే, తనకూ వున్నదని అమెరికా అధ్యక్షుడు, శ్రీ ఐసెన్‌హోవర్ నేడు విలేకరులకు చేశారు.

ఆయన ఈలా అన్నారు: "ముందు వచ్చేయుద్ధాలలో అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించడానికి రష్యా ఆమోదిస్తే నేగాని, ఈ పరీక్షలను నిలుపుచెయ్యడాన్నిగురించి అమెరికా రష్యాలో ఒప్పందానికి దిగకూడదు. తగిన కంట్రోలు పరిశీలన ఏర్పాట్లు వున్న నిరాయుధీకరణంలో ఈ పరీక్షలను నిషేధించడాన్నిగూర్చి నేను ఆలోచిస్తున్నాను."

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడుపత్రికావిలేఖరులతో గోష్ఠిసారపుతూ, ఈ అణ్వస్త్రవ్యవహారాన్ని గూర్చిగూడా రష్యా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణచెవ్ విరోధవ్యవహారాలనుగురించిచేసిన సూచనలను గురించి, చైనాతో వ్యాపారాన్ని గురించి, రెండుచైనాల సిద్ధాంతాన్ని గురించిగూడా మాట్లాడారు. శ్రీ కృష్ణచెవ్ సూచనలనుగూర్చి మాట్లాడుతూ ఇందులో అమెరికాను, అమెరికా మిత్రరాజ్యాలను విడదీయాలన్న ప్రయత్నం కన్పిస్తోందని శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పాడు. ఆయన చేసిన సూచనలలో క్రమక్రమనిరాయుధీకరణం మాత్రం తమకు నచ్చింది అన్నారు. "శ్రీ కృష్ణచెవ్ ఈ సూచన బాగుంది. అయితే దాన్ని నేను ఇంకా పరిశీలించాలి. ఆ పరిశీలన అయ్యేదాకా తిరస్కరించను" అని చెప్పారు.

ఆది నుంచీ ఒకటే అనుమానం

శ్రీ కృష్ణచెవ్ ఈమధ్య ఒక టెలివిజన్ ప్రసంగంలో విరోధానుసరించి కొన్ని సూచనలు చేశారు. విరోధాన్ని రాజ్యాలలోంచి అమెరికా తన సైన్యాలను ఉపసంహరిస్తుంది అని ఆయన అందులో అన్నారు. శ్రీ కృష్ణచెవ్ ఈ సూచనను శ్రీ ఐసెన్‌హోవర్ ఈలా విమర్శించారు: "ఈ విరోధాన సమస్య పెద్ద సమస్య. అందులో ఒక భాగాన్ని మాత్రం శ్రీ కృష్ణచెవ్ ఎత్తారు. అది గూడా ఒక్క అమెరికాకు మాత్రమే సంబంధించిందికాదు. అమెరికా యొక్క మిత్రరాజ్యాలన్నింటికీ సంబంధించింది. అందువల్ల

్యర్థులు

పొందాలంటే

లేజి,

, మద్రాసు-18.
మద్రాసు-1.
నును.

లకు

Bombay 2

ంగ్ కార్పొరేషన్.,
విజయవాడ-2.

రాజ్ద
దీపములు
(ఇండియా తయారీ)
ఎక్కువ కాలము
ప్రకాశవంతముగా
వెలుగును



బి టి హెచ్ పారంపరకు
చెందిన దీపములు
అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్.
కలకత్తా బొంబాయి, క్రొత్త ఢిల్లీ, మద్రాసు
బెంగుళూరు కోయంబత్తూరు నాగ్‌పూర్
AIX-126 TG

ఇప్పుడు భారతదేశములో తయారగుచున్న

క్రొత్తరకములైన హై-మైలర్ ట్రాక్షన్

గుడ్‌ఇయర్

దక్షిణ రైల్వే

మద్రాసు - బొంబాయిల మధ్య సెలవుదినముల ప్రత్యేకరైళ్లు.

మద్రాసు, బొంబాయిలమధ్యనున్న ప్రయాణీకుల రద్దీని తగ్గించుటకునూ, మద్రాసు - బొంబాయి మైలుబండ్లు, ఎక్స్‌ప్రెస్ బండ్లలోని అధిక రద్దీని తగ్గించుటకునూ, ఈ దిగువ నుదహరించిన తేదీలలో నం. 13, 14 మద్రాసు - బొంబాయి మైల్స్ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడిచే మైములలో మొదటి తరగతి, మూడవ తరగతి పెట్టెలు కలిగిన సెలవుదినముల ప్రత్యేకరైళ్లు ఇరువైపుల, మద్రాసు - బొంబాయిల మధ్య ప్రయాణముచేయును. నం. 13, 14 ఎక్స్‌ప్రెస్ బండ్లు యేయే స్టేషనులలో ఆగుటకు నిర్ణయించబడినవో ఆయా స్టేషనులలో ఈ సెలవుదినముల ప్రత్యేకరైళ్లుకూడ ఆగును.

మద్రాసు నుండి బొంబాయి పోవు సెలవుదినముల ప్రత్యేకరైళ్ల తేదీలు.	బొంబాయి నుండి మద్రాసు పోవు సెలవుదినముల ప్రత్యేక రైళ్ల తేదీలు.
మద్రాసు సెంట్రల్‌లో బయలుదేరుట } 13.00 Xకు లకు	బొంబాయిలో బయలుదేరుట 09.40 Xకు
బొంబాయి చేరుట 20.00 Xకు లకు	మద్రాసు సెంట్రల్ చేరుట } 16.10 Xకు
(1) 12-6-57 బుధవారం	(1) 14-6-57 శుక్రవారం
(2) 19-6-57 బుధవారం	(2) 21-6-57 శుక్రవారం

Xమనిక: ఈ సెలవుదినముల ప్రత్యేకరైళ్లలో ప్రయాణము చేయదలచిన వారు 10 రోజులు ముందుగా తమ సీట్లు రిజర్వు చేసుకొనవచ్చును. ఈ రైళ్లలో ప్రయాణము చేయువారు మెయిలు రేట్ల ప్రకారం ఛార్జీ చెల్లింపవలెను.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

ఆయుక్షీణం: వంధ్యత్వం: అంగవైకల్యం

అణురజపాత విపర్యాసాలనుగూర్చి అమెరికన్ శాస్త్రవేత్తల వివరణ

వాషింగ్టన్, జూన్ 4: ఇప్పటికి జరిగిన అణ్వస్త్ర పరీక్షల ఫలితంగానే లక్షలకు లక్షలు శిశువులు ముందుకాలంలో వికలాంగులు, రోగగ్రస్తులుఅయి పుట్టడం సంభవిస్తుందని అమెరికాలో ప్రఖ్యాతులైన ముగ్గురు జనుశ్శాస్త్రవేత్తలు, నేడు కాంగ్రెస్ (అమెరికా పార్లమెంటు)కు నివేదించారు.

రేడియోధార్మికశక్తికి జీవాణుజాతం ఎంతమాత్రం తట్టుకోలేదు. అందువల్ల ఇప్పటికే ఆధాతుజాతానికి ఎంత అపకారం జరగాలో, అంత అపకారం జరిగిపోయింది. మనుష్యునికి ఈ ఆకార విశేషాలను దిద్దుతున్న సర్వధాతుదపాన్యాలు, అప్పుడే ఎంతో దెబ్బతిని పోయినాయి అని వీరు వివరించారు.

అమెరికా కాంగ్రెస్ ఎగువసభ (సెనేట్) తాత్కాలిక అణుశక్తి ఉపసంఘం అణుద్రవ్యపాతంవల్ల ఏర్పడే ప్రమాదాలనుగురించి పరిశీలన చేస్తున్నారు. వారికి పంపించడానికి, డా॥ జేమ్స్ బ్రో, డా॥ లెంట్లీ గ్లాస్, డా॥ హెర్మాన్ ముల్లర్ - అనే ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు నివేదికలను తయారు చేశారు. వాటిల్లో ఈ విషయాలు వున్నాయి.

ఈ అణుద్రవ్యపాతానికి గురియైన ప్రజలు 200 కోట్లమంది శిశువులను కంటారు. అందులో 80 వేలమంది వికలులై పుడతారు అని డా॥ బ్రో లెక్కవేసి చెప్పారు,

డా॥ ముల్లర్ ఈలాఅన్నారు: ఇప్పటికి జరిగిన పరీక్షలవల్లనే, ప్రపంచంలో చాలామంది ఆయుఃప్రమాణం తగ్గిపోతుంది. ఆ జనసంఖ్య వేల్లోను, లక్షల్లోను, కోట్లలోను, వుంటుందిగాని, వందల్లోమాత్రం వుండదు.

డా॥ గ్లాస్,అణుశక్తి విపర్యాసాలు ఎట్లావుంటాయో పండ్లమీద ప్రయోగంచేసి చూచారు. ఇందువల్ల జీవాణుజాతంలో విపరీతమైన మార్పులువచ్చి, వంధ్యత్వం ప్రాప్తిస్తుందని తేలిందని ఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో ఫల సంరక్షణ పరిశ్రమ

సహాయానికి కేంద్రంచే ధనం కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్ 5: దేశంలో ఫల సంరక్షణోపాయాభివృద్ధికి గాను 200 ఫలరక్షక కేంద్రాలను స్థాపించడానికి గాను అప్పులు ఇవ్వడానికి భారత ప్రభుత్వం 30 లక్షల రూపాయలను కేటాయించి అట్టిపెట్టుతోంది.

బహుళ ఫలసంరక్షణ కేంద్రానికి 10 వేల రూపాయలకన్నా ఎక్కువ కాకుండా అప్పును ఇస్తారు. అంతకుమించి ఇవ్వరు. రక్షణ అడిగినవారికి రక్షణ ఇస్తారు.

పెద్దఎత్తున పండే ఫలసంరక్షణకర్మాగారానికి గాను, పంజాబు, మైసూరు, బీహారు, మైసూరు, ఒరిస్సా, ఆంధ్రరాష్ట్రాలకు 85 లక్షల రూపాయలు అప్పుగా ఇవ్వడానికిగూడా కేంద్ర ప్రభుత్వం పూనుకొన్నారు. ఈ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున పండే ఫల సంరక్షణ పరిశ్రమకు ఈ అప్పు ఇస్తారు. ఏ రాష్ట్రానికి 7 లక్షలకు మించి ఇవ్వరు.

ఈ అప్పులను, ఆ పరిశ్రమలవారికి కేంద్రం, రాష్ట్రప్రభుత్వాల ద్వారా సమకూరుస్తుంది. రెండో ప్రణాళిక ఫల సంరక్షణ కార్యక్రమాన్ని అనుసరించి, ఈ సహాయం లభిస్తుంది.

భారత సరుకు నౌకకు ప్రమాదం

బొంబాయి, జూన్ 4: 'జగతర, అనే 7000 టన్నుల భారత సరకు నౌక బర్మా సముద్ర తీరానికి దూరంగా మే 28న ఇసుకలో కూరుకొనిపోయింది. ఈ నౌకకు సహాయ పడేందుకు బ్రిటిష్ నౌకాదళానికి చెందిన ప్రిన్సేసాల్వర్ అనే 'టగ్' బయలుదేరింది. ఇది రేపు రాత్రికి, కూరుకొని పోయిన నౌక వద్దకు చేరుతుందని తెలిపింది.

జగతరకు కొద్దిగా నష్టం కలిగింది. ఈ నౌక మే 28 న 6 వేలటన్ను బర్మా బియ్యం వేసుకొని బాసిన్ రేవు నుంచి బయలుదేరింది. రేవుదాటి 60 మైళ్ళు వెళ్ళినతర్వాత ఇసుకలో కూరుకొని పోయింది. నౌకలో సిబ్బంది అంతా క్షేమంగానే ఉన్నారు.

స్టర్లింగ్ ప్రాంతం డాలర్ నిల్వలు

లండన్, జూన్ 4: స్టర్లింగ్ ప్రాంతం, బంగారు, డాలర్ నిల్వలు మరింత పెరిగాయి. ఈ పెరుగుదల మే నెలలో 2 కోట్ల 50 లక్షల డాలర్ల దాకా ఉందని యివాళ బ్రిటిష్ ఖజానా ప్రకటించింది.

మే 31 న ఉన్న మొత్తం నిల్వలు 234 కోట్ల 50 లక్షల డాలర్లు. ఇంతి నిల్వఉండడం ఆర్థికంగా బ్రిటన్ పరిస్థితి బాగా ఉన్నదనడానికి నిదర్శనం

ఆల్జీరియాకు సమితి సైన్యాలను పంపాలి

జాతీయోద్యమసంస్థ విజ్ఞప్తి

పారిస్, జూన్ 4: ఆల్జీరియాకు సమితి దళాలను పంపి, ఫ్రెంచి సైన్యాలను తక్షణమే ఉపసంహరింప జేయాలని ఆల్జీరియా జాతీయోద్యమసంస్థ విజ్ఞప్తి చేసింది.

గత వారంలో 302 మంది ఆల్జీరియన్ పౌరులను చిత్రవధ చేసినందుకు ఫ్రాన్సుపై తగుచర్య తీసికోవాలనీ, దేశంలో శాంతి నెలకొల్పాలనీ భద్రతా మండలికి విజ్ఞప్తి చేయనున్నట్లు ఈ ప్రకటనలో తెలిపారు. ఒక రౌండ్ టేబిల్ సమావేశాన్ని జరిపి, ఆల్జీరియా పౌరులస్వయం నిర్ణయాధికారాన్ని ఆమోదించడమూ, అంతర్జాతీయ సంఘ పర్యవేక్షణలో ఎన్నికలు జరపడమూ మాత్రమే ఆల్జీరియా సమస్యా పరిష్కారానికి మార్గాలని కూడా నీరు స్పష్టంచేశారు. ఇందుకు అనుగుణంగా ఫ్రెంచిసైన్యాలను తక్షణమే నైదొలగేటట్లుచేసి, సమితి సైన్యాలను ఏర్పాటు చేయాలన్నారు.

50 లక్షల దేశభక్తుల వధ

కైరో, జూన్ 4: స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైన గత 80 నెలలుగా మొత్తం 50 లక్షలమంది దేశభక్తులవరకూ ఫ్రెంచిసైనికులు హత్య చేశారని ఆల్జీరియా విముక్తి ఉద్యమం నాయకుడు డాక్టర్ అమీర్ సేబుఫీక్ అన్నారు. ఫ్రెంచివారి దుర్గతాలను రాక్షసచర్యలను సహించలేక వాలుగు లక్షలమందిఆల్జీరియనులుపరిసరాలలోని ట్యునీషియా, మొరాకోలకు పారిపోయారన్నారు. ఫ్రెంచివారిచేత రాక్షస చర్యలను విరమింప చేయడానికి తమతిమ పలుకుబడిని వినియోగించ మలసిందని శ్రీ నెహ్రూను, ఐసెన్‌హోవర్‌ను తమధ్యనే కైరోలోని ఆల్జీరియా విముక్తి ఉద్యమనాయకులు అభ్యర్థించిందన్నారు.

ఫ్రెంచి దురాగతాలను వివరించేందుకు ఆసియా, ఆఫ్రికా, యూరప్ రాజ్యాలలో తమపక్ష ప్రతినిధులు పర్యటన చేస్తున్నారని కూడా ఆయన అన్నారు.

పొగాకుపై సుంకం పెంచరాదు

శ్రీకాకుళం జిల్లా కుటీర పరిశ్రమసంఘం విజ్ఞప్తి

శ్రీకాకుళం, జూన్ 4: జిల్లా పొగాకు, కుటీర పరిశ్రమాభివృద్ధి సంఘ కార్యవర్గం నిన్న శ్రీ పి. వల్లభరాయుడు అధ్యక్షతన సమావేశమై పొగాకుపై సుంకం పెంచరాదని, కొనుగోలుదారులు వర్తకులు కూడా దెబ్బతినగలరని, యీ పరిశ్రమ నష్టపడితే, లక్షలమందికి జీవనోపాధి పోగలదని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

కుటీర పరిశ్రమద్వారా తయారయిన ప్రతి 100 చుట్టలపైన పన్ను మినహాయింపు 14 అణాలనుంచి రు 2 వరకు పెంచాలని కోరారు. ఆదాయపుపన్ను పరిమితి తగ్గించినందుకు అసమ్మతి తెలిపారు.

ప్రకాశం పంతులుగారి మృతికి విచారం వెల్లడించారు.

ఆంధ్ర బాలానందసంఘం

మద్రాస్, జూన్ 4: ఆంధ్రకేసరి శ్రీ టి. ప్రకాశంపంతులుగారి మృతికి సంతాపం తెలుపుటకు మద్రాసు బాలలు రాయపేట శ్రీపురం వీధిలో ఆంధ్ర బాలానందసంఘ భవనంలో సభను జరిపారు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి పిల్లలకు శ్రీ ప్రకాశంగారు దేశం కొరకు చేసిన త్యాగాన్ని గురించియు ఆయన ధైర్య సాహసాలను గురించి కూడా మాట్లాడినారు. పిల్లలందరినీ ఆ యన జీవితచరిత్రను చదివి ఆయనలోఉన్న గొప్ప గుణములను అలవరుచుకొనమని చెప్పినారు.

తరువాత అధ్యక్షులు శ్రీ పోటూరి సత్యనారాయణ శ్రీ ప్రకాశంపంతులు గారిని గురించి చెబుతూ ఆయనలో భారత వీరులైన పంచపాండవులలో ఉన్న గొప్ప గుణములన్నీ ఏకీభవించి ఉన్నాయని చెప్పినారు.

శ్రీమతి కస్తూరి రుక్మిణమ్మ, శ్రీమతి పి. శేషాంతెలుగులుకూడా మాట్లాడినారు. పిల్లలు పంతులుగారి గురించి పాటలు పాడినమీదట సభ ముగిసినది.

మూడవతరగతి ప్రయాణికులు నిద్రపోవటానికి వసతి

కొత్తరకం రైలుపెట్టెలనుత్వరలో ప్రవేశపెట్టారు

న్యూఢిల్లీ జూన్ 5: రైలు ప్రయాణీకులు నిద్రపోవటానికి కూర్చోటానికి సమాన వీలుగా రెండంతస్తుల బల్లలు గల కొత్తరకం మూడో తరగతి పెట్టెలను త్వరలో ప్రవేశపెట్టటానికి భారత రైల్వేలు నిశ్చయించి ఉన్నది.

ఈ పెట్టెలలో క్రింది అంతస్తు బల్లలపై కూర్చునే వసతి, పై అంతస్తులో నిద్ర పోవటానికి వసతి ఉంటుంది.

ప్రస్తుతం మూడవ తరగతి ప్రయాణీకులుకు నిద్ర పోవటానికి పలు రైలు మార్గాలలో మూడంతస్తుల బల్లలు కలిగిన బండ్లు ఉంటున్నాయి. ఇప్పుడు యీ కొత్తరకం పెట్టెలను ప్రవేశపెటాలని తలపెట్టటానికి కారణం యిది వరకు ఉండిన మూడంతస్తుల బల్లల పెట్టెలు ప్రయాణీకులకు వసతిగా ఉన్నవా లేక రెంటంతస్తుల కొత్తరకం పెట్టెలు సౌకర్యంగాను హాయిగాను ఉంటవా అని తెలుసుకు నేందుకు యిది తలపెట్టి ఉన్నారు.

ఇప్పుడు ఒక రాత్రికి ఒక స్థానానికి తీసుకొంటున్న రూ 3 ల కంటే ప్రకారమే కొత్త బండ్లలో కూడా ప్రయాణీకులు నిద్ర పోవటానికి ఛార్జి పుచ్చుకొంటారు.

ఈ కొత్త మూడవ తరగతి రైలు పెట్టెలు, మద్రాసు-బెంగుళూరు మెయిలులో, ఢిల్లీ-లక్నో ఎక్స్‌ప్రెస్, హౌరాంపూరి ఎక్స్‌ప్రెస్, మెహసనా భావనగర్ ఎక్స్‌ప్రెస్, లక్నో-కత్‌గోడం ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ-బికనీరు మెయిలు, మద్రాసు-తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్ బండ్లలో నడుస్తాయి.

ఈ కొత్తరకం పెట్టెలలో బ్రాడ్ గేజ్ వాటియందు 24 మరికి మీటర్ గేజ్ వాటియందు 16 మంది ప్రయాణీకులకు నిద్ర పోవటానికి వసతి ఉంటుంది. బ్రాడ్ గేజ్ పెట్టెలలో సామానును పడవేసే నిమిత్తం ప్రత్యేక గదికూడా ఉండగలదు.

జాతీయ విస్తరణ కేంద్ర ప్రారంభం

నగరి, జూన్ 5: కాళ్ళకటి నగరం జాతీయ విస్తరణకేంద్రానికి ఈ నెల 1వ తేదీన జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభోత్సవసందర్భంలోజరిగిన సభకుశ్రీకల్లూరి సుబ్బారావుఅధ్యక్షతవహించారు.

శ్రీయుతులు ఆర్. బి. రామకృష్ణరాజు, బి. ఆర్. సుదర్శనవర్మ, సుబ్రహ్మణ్యం దాజు, శివయ్య, కృష్ణమరాజు, రామారావు జాతీయ విస్తరణ కార్యక్రమ లక్ష్యం వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమ సాఫల్యానికి ప్రజల సంపూర్ణ సహాయ సహకారాలు అవశ్యకమని శ్రీ కల్లూరి సుబ్బారావు చెప్పారు,

జాతీయ విస్తరణ కేంద్ర ప్రారంభ సందర్భంలో వస్తు ప్రదర్శనము, పశువుల ప్రదర్శనము కూడా ఏర్పాటు చేయబడినది.

జమున ఇలా చెప్పుచున్నది "దాని తెలుపు లక్స్ టాయ్‌లెట్ సబ్బు శుద్ధమైనది అని ధృవపరచుచున్నది!"

ఆంధ్రదేశంలో జన్మించిన జమున అమోఘమైన పాటవరాలు, మరియు ఇంగ్లీషు, తమిళం, కన్నడం, తెలుగు భాషలతోపాటు, హిందీ ధారాళంగా మాట్లాడుతుంది. 1952లో ఒక తెలుగు చలన చిత్రమందలి ఆమె నటనా కౌశల్యం, త్వరలో ఆమెను దక్షిణ భారతీయ చలన చిత్రములందు సువసిద్ధ నటిగా స్థిరనటనటిని.
నేను ఆమె అనేక ప్రఖ్యాత చలన చిత్రములందు నటించియున్నట్టి అఖిల భారత సినీమా తారయైనున్నది. ఆమెయొక్క ప్రకాశమాన యౌవన చర్మ సౌందర్యము, తన వృత్తియందు ఆమెకు దాంపత్యకరమగా సహకరించిందని ఆమె ఎరుగును. "నా చర్మమును ఎంతో మృదువుగాను యౌవనవంతముగాను ఉంచుచున్నందుకు లక్స్ టాయ్‌లెట్ సబ్బుకు అభినందనాలు" అని ఆమె చెప్పుచున్నది.

మీ చర్మమును శుద్ధమైనదిగాను పరిమళమగు లక్స్ టాయ్‌లెట్ సబ్బుతో పంచుకొనుడు...

లక్స్
టాయ్‌లెట్ సబ్బు
శరీరమంతటి సౌందర్యము కొరకు
—పేరుమైన పెద్దపైజాను వాడుకు

సినీమా తారలకు సౌందర్యము సబ్బు